కర్నూలు | నంద్యాల
వార్త
5 సెప్టెంబర్ 2025 శుక్రవారం పేజీలు 4

# మెడికల్ కళాశాల విద్యార్థులకు.. అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం

**– రూ.8.70లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన కలెక్టర్**



**నంద్యాల హాస్పటల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** నంద్యాల మెడికల్ కళాశాలలోని విద్యార్థులకు చక్కటి తరగతి గదులు, హాస్టల్ వసతులు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్నారు. గురువారం స్తానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ.8.70లక్షలతో నూతనంగా నిర్మించిన ఆర్వో ప్లాంట్ మరియు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓ టిడిఎస్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతు నంద్యాల నూతన జిల్లాలో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అన్ని మౌళిక వసతులు కల్పించి విద్యార్థుల అభివృద్ధికికృషి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల కోరిక మేరకు రల్వే సి.ఎస్.ఆర్.. నిధులతో ఆర్వో ప్లాంట్ నిర్మించడం జరిగిందన్నారు. కేసి కెనాల్ మెడికల్ కళాశాలలో లోపల వెళుతొందని ఆ ప్రాంతంలో గ్రీనరీ ఏర్పాటు తోపాటు బెంచీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంభంధించి రూ.40లక్షలు ఖర్చు చేసి ఈ కార్యక్రమాన్ని 15 రోజుల లోపల పూర్తి చేయడం జరుగుతుందని, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో మంచి ఫ్యాకల్టీలు ఉన్నారని వీరందరూ చక్కటి విద్యను అంధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ఆర్ఢభ్యూఎస్ అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

# గణపతి బప్పా..మోరియా..!









- ప్రశాంతంగా గణేష్ నిమజ్జనోత్సవం
- మతసామరస్యంతో వేడుక జరుపుకోవాలి .. కలెక్టర్
- సీసీ కెమెరాలు పర్యవేక్షణలో కార్యక్రమం .. ఎస్పీ
- రాంబోట్ల దేవాలయం వద్ద గణనాధునికి విశేష పూజలు
- నాయకులు అధికారుల మధ్య ప్రారంభమైన శోభాయాత్ర










గణపతి బప్పా మోరియా... అంటూ కర్నూలు నగరం మారు మోగింది. గల్లీ నుంచి ప్రధాన రహదారుల వరకు సాగిన గణనాధుని శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. చిన్న పెద్దా తారతమ్యం లేకుండా అందరూ ఉత్సాహంగా నిమజ్జనోత్సవం లో పాలుపంచుకున్నా రు. గణనాధుడిని ఆయన తల్లి గంగమ్మ ఒడికి చేర్చేందుకు భక్తాదులు భక్తిశ్రద్ధలతో తరలివచ్చారు. సాయంత్రం నుంచి నగరమంతా వినాయక శోభాయాత్ర తో కలకలలాడింది. ప్రభుత్వ ప్రత్యేక చర్యలతో కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించారు. 1200 వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవంకు 2000 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే కర్నూలులో వినాయక నిమజ్జనోత్సవం అత్యంత ప్రశాంతంగా వైభవోపేతంగా జరుగింది. గత కొన్ని దశాబ్దాలుగా మతసామరస్యానికి ప్రతీకగా కర్నూలులో జరుగుతున్న వినాయక నిమజ్జనానికి ఓ ప్రత్యేకత కూడా ఉంది..

కర్నూలు ప్రభాతవార్త:

# ఉల్లి రైతుల.. గగ్గోలు !

- పంటను పశువులకు మేతగా వదిలిన రైతులు
- రేట్లు లేక రోడ్డుపైన ఉల్లి పంటను పారవేసిన రైతన్నలు
- ఒకవైపు భారీ వర్షాలు.. మరోవైపు రేట్లు పతనం..




**పెద్దకడబూరు సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ఎన్నో ఆశలతో ఆరుగాలం కష్టపడి పండించిన పంట భారీ వర్షాలతో చేతికి రాకుండానే చేజారిపోవడం అరకొరగా పండిన పంటకు కూడా రేట్లు భారీగా పతనం అవడంతో కూలి డబ్బులకు కూడా రాక పంటను పశువులకు మేతగా వదిలి వస్తున్నారు మిగిలిన పంటను రోడ్లపై పారవేస్తూ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు మండల పరిధిలో గవిగట్టు క్రాస్ దగ్గర బాపులదొడ్డి గ్రామానికి చెందిన పొలాలను కౌలు రైతులు మాధ వరం పెద్ద ఉసేని నరసింహులు ఇబ్రహీం కాశీం అనే రైతులు ఉల్లి పంటను సాగు చేశారు పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు కురవడంతో తీవ్రంగా నష్టపోయా మని హుసేని నరసింహులు అనే రైతులు గురువారం విలేకరుల ముందు వాపోయారు రేట్లు లేకపోవడంతో పండిన పంట కూలీలకు కూడా సరిపోకపోవడంతో పొలంలోనే ఉన్న పంటను దున్నేశానని మరో రైతు ఇబ్రహీం కన్నీటి పర్యంతమయ్యారు భారీ వర్షాలు రావడంతో పంట బయటకు తీసుకోలేక పొలంలోనే వదిలేసామని మరి కొంత పొలంలో ఉన్న ఉల్లి పంటను తీయకుండానే పశువులకు మేతగా వదిలేశామని మిగిలిన పంటను తీసి ఆరబెట్టే సమయంలో వర్షాలు రావడంతో వాటిని కాపాడుకోలేక రోడ్డుపైనే వదిలేశామని రైతులు తెలిపారు ఉల్లి పంటను పండించేందుకు ఎకరాకు 50,000 పైనే పెట్టుబడి పెట్టా మని భారీ వర్షాలు, రేట్లు లేకపోవడం వల్ల ఒక్కో రైతు 2 లక్షల వరకు అప్పుల పాలయ్యార న్నారు ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన ఉల్లి రైతులను ఆదుకోవాలనిఆయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు మండ లంలో నౌలేకల్ మేకడోనా ,కల్లు కుంట చిన్న తుంబలం బసలదొడ్డి హెచ్ మురవని రాగిమాన్ దొడ్డి గంగులపాడు తదితర గ్రామాల్లో ఉల్లి పంట వేసి రైతులు భారీగా నష్టపోయామని ప్రభుత్వము తక్షణమే ఉల్లి రైతులకు ఎకరాకు 20,000 చొప్పున ఆర్థిక సాయం చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు రైతుకు పంట ఇంటికి చేరేంతవరకు నమ్మకం లేకుండా పోయింది అన్నం పెట్టే రైతన్నను ప్రభుత్వం ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా వుంది

# నిమజ్జన శోభా యాత్ర ను పరిశీలించిన ... జిల్లా కలెక్టర్ ఎస్పీ



**కర్నూలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనం సందర్భంగా కర్నూలు రాంబొట్ల దేవాలయ గణేష్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,మరియు ప్రజా ప్రతినిధులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . పాతబస్తీలో నిమజ్జనం శోభా యాత్రను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కాలినడకన పర్యటించి పరిశీలించారు. పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జనం సజావుగా సాగేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జనం పూర్తి అయ్యేవరకు అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖ అధికారుల సమన్వయంతో నిమజ్జనం కార్యక్రమ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాల న్నారు. వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా.. నిర్వహించుకోవాలి



**కర్నూలు, సెప్టెంబరు 04, ప్రభాతవార్త. :** వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతా వరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం రాంబొట్ల దేవాలయం లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి నంద్యా ల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, నగర మేయర్ బి.వై.రామయ్య, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సాగనంపారు. అనంతరం రాంబొట్ల దేవాలయం వద్ద జరిగిన గణనాథుడి లడ్డు వేలం పాటలో లడ్డును 6 లక్షల 1 వేయి రూపాయలకు వరుసగా ఐదోవ సారి నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా.బైరెడ్డి శబరి దక్కించుకున్నారు.

# ఆచార్య.. దేవో భవా..!



"ఆచార్య దేవో భవ" "గురుభ్యో నమః".. పూజనీయులైన గురుబ్రహ్మల స్థానం ఎప్పుడూ ఉన్నత శిఖరంపైనే..నడకను నేర్పి నడతను తీర్చి, బతుకును సరిదిద్దే గురువులకు ఎప్పుడు అగ్రపీఠమే.. గురువంటే గతం, వర్తమానం, భవిష్యత్తు.. గురువును గౌరవించడమంటే మన భవితను మనం గౌరవించడం..రేపటి తరాన్ని ఆదర్శ పౌరులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర వహించే గురువులే అసలైన జాతి నిర్మాతలు అలాంటి జాతి నిర్మాతల్లో గురువులకే మహా గురువైన ఆదర్శ సుమమల్లి..సర్వేపల్లి రాధాకృష్ణన్.. మనం ఎప్పటికి పూర్తిగా తెలుసుకోలేని మహోన్నత వ్యక్తి, అక్షరానికే అతను ఓ శక్తి.. తత్వవేత్తగా, ఆచార్యులుగా, పరిపాలన నిర్భీకుడుగా భారతదేశం ఎన్నటికి మరచిపోలేని, మరవకూడని విజ్ఞాన కల్పవల్లి.. మన సర్వేపల్లి రాధాకృష్ణన్..

**కోసిగి, సెప్టెంబరు 3, ప్రభాతవార్త** మద్రాసు రాష్ట్రంలోని తిరుత్తణిలో సెప్టెంబరు 5, 1888లో రాధాకృష్ణన్ జన్మించారు. తండ్రి వీరసామయ్య తహశీల్దారుగా పని చేస్తుండడం వల్ల తొలి విద్యాభ్యాసం తిరుత్తణి, తిరుపతిలలో జరిగింది. తదుపరి రాయవేలూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజిలలో చదివి ఎం.ఏ డిగ్రీ తీసుకున్నారు. తన 18వ ఏటానే శివకామమ్మతో వివాహం అయింది. అయితే 'వివాహం విద్యా వినాశనం' అనే పెద్దల సూక్తిని అటకెక్కించి డిగ్రీ అందుకున్నారు. పెళ్లైన రెండేళ్లకే రాధకృష్ణన్ రాసిన ప్రథమగ్రంథం అచ్చు అయి మార్కెట్టుకు చేరింది. ఆనాటి 20 ఏళ్ల కుర్రాడు రాసిన 'ది ఎథిక్స్ ఆఫ్ వేదాంత అండ్ ఇట్స్ మెటీరియల్ ప్రిసపోజిషన్' ఓ సృజనాత్మక రచనా.. అది మద్రాసు విశ్వవిద్యాలయానికి అతడిచ్చిన ఎం.ఏ సిద్దాంత గ్రంథం. కాలేజి రోజుల్లోనే ఫిలాసఫి ప్రధాన విషయంగా చదివి, భారతీయ తాత్విక మహాత్వాన్ని ఒంట పట్టించుకున్నారు. 21సంవత్సరాల వయస్సులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ప్రొఫెసర్‌గా అధ్యాపక వృత్తిని మొదలు పెట్టారు. తరువాత మైసూరు యూనివర్సీటిలో తత్వశాస్త్ర అధ్యాపకునిగా పనిచేశారు. పిదప కలకత్త విశ్వవిద్యాలయంలో మానసిక తత్వశాస్త్ర శాఖలకు ఆచార్యులుగా నియమితులయ్యారు.

• వివరాలు 2లో

# కలుగోట్ల గ్రామంలో చెట్లు నరికివేత కనిపించడం లేదా..?




**వెల్దుర్తి, సెప్టెంబర్4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కలుగోట్ల గ్రామ సమీపంలో రోడ్డు ప్రక్కన పొలాలను ఆనుకొని ఉన్న చెట ్లను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యధేచ్చగా నరికి సొమ్ము చేసుకుంటున్నారు. అదేవిధంగా గ్రామంలోని నీటి కుంట ప్రక్కన ఉన్న పెద్ద వేపచెటు ్టను సైత ం నరికి ముక్కలు, ముక్కలుగా వేశారు. అవి అమ్ముకుంటు న్నారు. వాల్టా చట్టం ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో నీరు, భూమి, వృక్షాల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. వేసవికాలంలో బాటసారులకు నీడనిచ్చే చెట్లను నరికివేస్తే ఇబ్బందులు వస్తాయని తెలిసినా అక్రమార్జనకు అలవాటుపడిన వారు మానడం లేదు. అయితే కొందరు ఈ వాలా ్ట చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ చెట్ల నరికివేత సంబంధిత అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ నరికివేతకు అనుమతులు ఉన్నాయా ఉంటే ఎవరు అనుమతి ఇచ్చారో అధికారులకే తెలియాలి.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**– అనాథలైన ముగ్గురు పిల్లలు**



**మద్దికెర, సెప్టెంబరు 4, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని సాయినగర్‌లో గురువారంనాడు తాసిలి హనుమంతు(50) తన స్వగృహంలో గురువారంనాడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు ఆడ పిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. దాదాపు రూ.10 లక్షల మేర అప్పులు ఉన్నాయని భార్య తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్‌నాయక్ తెలిపారు.

# రైతు సేవా కేంద్రాలకు 490 మెట్రిక్ టన్నుల యూరియా

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః** పాములపాడు మండలంలోని రైతుసేవా కేంద్రాలకు 490 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. రైతులకు నేటి నుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందరికి అందజేస్తామని రైతులు అందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. ఈనెల 9, 10 తేదిల్లో కూడ మండలానికి దాదాపు 370 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు తెలిపారు. రైతుసేవా కేంద్రాల్లో వచ్చిన యూరియాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అధికారులు గ్రామాల్లో సమస్యలపై దృష్టి సాధించండి

**: మండల సమావేశంలో ఎంపీపీ జూటూరు హేమలత**

**చిప్పగిరి, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త :** మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు దృష్టి సాధించండి అని ఎంపీపీ జూటూరు హేమలత పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి లో మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ జూటూరు హేమలత అధ్యక్షతన, ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో మండలంలోని ఆయా శాఖల అధికారులు, గ్రామస్థాయి అధికారులతో కలిసి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండలోని అంశాలను మాట్లాడుతుండగా, వ్యవసాయ, విద్యుత్, ఆరోగ్యం, త్రాగునీరు, లు సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచులు బిల్డోన కరివేముల సావిత్రి, దేగులపాడు నీలకంఠ,



మల్లమ్మ, రామదుర్గం రోహిణి, తదితరులు అధికారులను సమస్యలపై నిలదీశారు. అధికారులు మాటలతో సరిపెట్టకుండా పనులు చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. దీంతో ఎంపీపీ కలుగజేసుకొని అధికారుల పనితీరులో మార్పు రావాలని కోరారు. సీజనల్ వ్యాధులకు అనుగుణంగా మండలంలోని గ్రామాలలో కార్యదర్శులు పారిశుద్ధ్య పనులు చేయించి త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి ప్రజల రోగాల బారిన పడకుండా కాపాడాలన్నారు. అలాగే వైద్య అధికారులు కూడా తమ వంతుగా కృషిచేసి వైద్య సిబ్బందిని గ్రామాల్లో పర్యటించే విధంగా చర్యలు తీసుకోవాలని డాక్టర్ అఫ్రోజ్ జహాన్ ను ఆదేశించారు. అనంతరం వెలుగు, పంచాయతీరాజ్, తదితర అంశాల వారిగా అజెండాలోని అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సావిత్రి, ఫరూక్, డాక్టర్ అఫ్రోజ్ జహాన్ ,పంచాయతీరాజ్ ఏ ఈ సోమప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఏపీవో జుబేర్ అహ్మద్, వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్, ఏపిఎం శివయ్య, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఈరమ్మ,సూపర్డెంట్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, వెటర్నరీ డాక్టర్ కృష్ణ నాయక్ , హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్,కార్యదర్శులు బాలన్న, ప్రమీల, సురేంద్ర, సిసింద్రీ, సుధీర్, నరేంద్ర, తో పాటు తదితర శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టార్పాలిన్ పట్టలు రైతులకు ఎంతో ఉపయోగం

**-ఎంపీడిఓ నూర్జహాన్**

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త ః** ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో రైతన్నలు ధాన్యం అరబోసుకునేందుకు టార్పిలిన్ పట్టలు ఎంతో ఉపయోగమని ఆళ్లగడ్డ ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని బాచేపల్లిలో ఏర్పాటు చేసిన టార్పిలిన్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అహోబిలం శ్రీనివాససేవా సంస్థ ఆధ్వర్యంలో బాచేపల్లి, బాచేపల్లి తాండ, ఆర్ కృష్ణాపురం, అహోబిలం, కొండంపల్లె గ్రామాలకు చెందిన 175 మంది రైతులకు టార్పలిన్ పట్టలు అందజేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క పట్ట రూ.4500లు అయితే దాన్ని కేవలం రూ.1650లకే 175 మంది రైతులకు పంపిణి చేయడం హార్షణియం అన్నారు. రైతు సోదరుల అభివృద్దే ధ్యేయంగా అహోబిలం శ్రీనివాస్ సేవా సంస్థ తమ ఉదార స్వభావాన్ని చాటుకుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ శీలం హరికుమార్‌రెడ్డి, అహోబిలం శ్రీనివాస సేవా సంస్థ నిర్వాహకులు, అయా గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

# యూరియ కోసం రైతులు ఆదైర్యపడవద్దు

**: జిల్లా కలెక్టర్ ఆదేశాలతో యూరియ సంవృద్ధిగా పంపిణి**

**ఆత్మకూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో యూరియ కోసం రైతులు ఆదైర్య పడవద్దని రైతన్నలకు సంవృద్ధిగా యూరియను పంపిణి చేసేందుకు జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘణియా ఆదేశాలతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో రైతులకు యూరియ అందించే విదంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే.హేమలత గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రాల ద్వారా సుమారు 1916మెట్రిక్ టన్నుల యూరియను పంపిణి చేయడం జరిగిందని, ప్రవేట్ ఎరువుల దుఖాణాల దగ్గర సుమారు 2,525.2 మెట్రిక్ టన్నులు యూరియను రైతులకు అందించడం జరిగిందన్నారు. వీటితో పాటు సొసైటిల ద్వారా 958 టన్నుల యూరియను పంపిణి చేశామని వివరించారు. ఇదే కాక ఆత్మకూరు వ్యవసాయశాఖ డివిజన్ పరిధిలో యూరియ కోసం ఇబ్బంది పడుతున్న రైతన్నలను దృష్టిలో ఉంచుకోని రేపో మరునాడో సుమారు 525.35 మెట్రిక్ టన్నులు యూరియ కావాలని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం రైతులకు యూరియ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు తెలిపారు. ఎటువంటి ఆభద్రతకు గురి కాకుండా అధికంగా అవసరం ఎన్న ఎక్కువ కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోకూడదని చెప్పారు. సంబందిత రైతు భరోసా కేంద్రాలో పేర్లు నమోదు చేసుకోని యూరియ తీసుకోవాలని వివరించారు.

# గణపతి బప్పా మోరియా...

**(మొదటి పేజీ తరువాయి ) : కర్నూలు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వినాయక చవితి ఉత్సవాలు జరిగేది కర్నూలులోనే. వాస్తవంగా హైదరాబాద్ తర్వాత ముస్లిం జనాభా అత్యధికంగా ఉండేది కర్నూలు జిల్లాలోనే. అలాంటి జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు జరగడం విశేషంగా చెప్పుకుంటారు. తొమ్మిది రోజులు విశేష పూజలు అందుకున్న గణనాధులను గురువారం గంగమ్మ వడికి చేర్చారు.. అలాగే నగరంలోని అన్ని కాలనీలలో ప్రతిష్ఠించబడిన ఈ విగ్రహాలు ఈ మధ్యాహ్నం నుంచి ఒక్కొక్కటిగా బయలుదేరి ప్రధాన వీధుల గుండా కేసీ కెనాల్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక ఘాటుకు చేరుకున్నాయి. అధికారులు పెద్ద పెద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. తెల్లవారు జాము వరకు నిమజ్జన కార్యక్రమం సాగింది. నిమజ్జనం దగ్గర ఎలాంటి చిన్న సంఘటన జరిగినా కూడా ఎదుర్కొనేందుకు ప్రశాంత నిమజ్జనం కోసం 150 మందికి పైగా గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉన్నారు.2 వేల మందికి పైగా పోలీసులు కట్టుదిట్టంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరమంతటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా మళ్లించారు. నగర శివారులలోనే కార్లు బస్సులు మళ్లిస్తున్నారు. మొట్టమొదట ప్రత్యేక పూజలు చేసి రాంబట్ల దేవాలయం దగ్గర ఉన్న వినాయక విగ్రహాన్ని తరలించడంతో శోభాయాత్ర ప్రారంభమైంది. పిల్లలు వృద్దులు, మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా మొత్తం నగర జనాభా అంతా రోడ్లమీదకి వచ్చి వినాయక నిమజ్జనం ఉత్సవాల్లో పాల్గొంటున్నారు. వాస్తవంగా వినాయక నిమజ్జనం చేసేందుకు కేసీ కెనాల్ లో నీరు లేదు. అయినా కూడా ప్రత్యేకంగా సుంకేసుల రిజర్వాయర్ నుంచి నిమజ్జనం కోసమే నీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ రంజిత్ భాష శోభాయాత్రలో పాల్గొని ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్వయంగా బందోబస్తు ఏర్పాటు పర్యవేక్షించారు. నగర ప్రముఖులు ఎమ్మెల్యేలు అధికారులు నిమజ్జన ఉత్సవాలలో పాలుపంచుకున్నారు. కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగము రెవెన్యూ యంత్రాంగము కర్నూల్ గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు నగరవాసులను అప్రమత్తం చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని కేసీ కెనాల్ లో భారీ విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు పెద్ద పెద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. దాదాపు 1200 విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నిమజ్జన ఘాట్లను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాలలో హైదరాబాద్ తర్వాత అంత భారీ స్థాయిలో వినాయక ఉత్సవాలు జరిగేది కర్నూలులోనే. ఈ రాత్రంతా నిమజ్జన కార్యక్రమం విద్యుత్ కాంతుల మధ్య వైభవంగా జరుగింది.

# గుమ్మనూరు థిష్టిబొమ్మ ధగ్దం

**నందికొట్కూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**



సోలార్ ప్రాజెక్టు భూసేకరణ నేపథ్యంలో పరిశీలనకు వెళ్ళిన రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డిపై తీవ్ర పదజాలంతో దుర్భషలాడిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వెంటనే బేషరుతుగా క్షమాపణ చెప్పాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పక్కీర్‌సాహెబ్ అధ్యక్షతన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పటేల్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి గుమ్మనూరు థిష్టిబొమ్మను ధగ్దం చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్‌కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు గుత్తి, పామిడి మండంలో ఏర్పాటు చేయబోతున్న సోలార్ ప్రాజెక్టుకు సంభంధించి జరుగుతున్న భూసేకరణ పరిశీలించేందుకు వెళ్ళిన ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపై గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నోరు పారేసుకోవడం దుర్మార్గంగా ఉందన్నారు. అరగంటలో ఇక్కడి నుండి కాళీ చేయక పోతే అక్కడికి వచ్చి తరిమి కొడతామని బెధిరించే విధంగా పోన్లో మాట్లాడడం ప్రజా ప్రతినిధి దిగజారుడు చర్యలకు నిదర్శనం అని, పత్రికలలో రాయలేని విధంగా ఒక ఎమ్మెల్యే మాట్లాడడం దారుణమని, ఇలాంటి బెదిరింపులకు ఎవరు బయపడడరని, వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు బెస్తరాజు, గోపాలకృష్ణ, లింగస్వామి, ఉస్మాన్‌బాష, ఎం.కర్ణ, రంగమ్మ, రాజశేఖర్ పాల్గొన్నారు.

# టిడిపి కార్యకర్త మృతి

**చాగలమర్రి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**



మండలంలోని తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కరకాలయాకోబ్(65) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ లాయరు నరసింహారెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మృతుని కుటుంబాన్ని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమా అఖిలప్రియ అన్నివిధాలుగా ఆదుకుంటుందని కన్వీనర్ తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు సింగిల్‌విండో అధ్యక్షులు హుసేన్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణ, హరి, ఓబులపతి, గాబ్రియల్, పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ముమ్మరంగా పారిశుద్ద్యపనులు

**: వార్తకు స్పందన..**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



వీడని డెంగీ జ్వరాలు అనే శీర్షికన వార్త ప్రచురణ అయిన నేపథ్యంలో జిల్లా అధికారులు స్పందించారు.కర్నూలు జిలా ్ల కలెక్టర్ పి.రంజిత్‌బాష ఆదేశాల మేరకు కర్నూలు డిపిఓ భాస్కర్ పర్యవేక్షణలో వెల్దుర్తి పట్టణం లోని 15,7 వార్డులతో పాటు ఐజినగర్, ఎస్సీ కాలనీలో గురువారం గ్రామ పంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్ ఆధ్వర్యంలో పారిశుద్ద్యపనులు చేపటా ్టరు.మురికినీరు ని ల ్వ ఉన్న ప్రదేశాలలో నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.దోమల నివారణకు ఫాగింగ్ చేయించి మురికికాల్వలు,మురికినీరు ప్రవహించే చోటును శుభ్రం చేసి పిచికారి చేయించారు. ఆరోగ్యసిబ్బంది, ఆశాకార ్యకర్తలు ఫీవర్ సర్వే చేపట్టారు. కెజిబివితో పాటు ఇతర పాఠశాలలో ఫాగింగ్ చేయంచారు. సచివాలయం పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం



**వెల్దుర్తి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి, రామళ్లకోటలో గురువారం పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలైన శ్రీవిద్యానికేతన్, శ్రీశారద విద్యానికేతన్, శ్రీ సత్యసాయి ఇంగ్లీష్‌మీడియం, శర్మాస్ యుపి పాఠశాల, పద్మవిద్యావికాస్, అమరావతి, శ్రీలక్ష్మీవిద్యానికేతన్ పాఠశాలల నిర్వాహకులు ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ 138వ జయంతి సందర ్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం హెచ్ఎం, ఉపాధ్యాయులను సన్మానించారు. ఆయా పాఠశాలల నిర్వాహకులు జి.రమణాచలం, జి.హరినాథ్, జలప్రతాప్,కాత్యాయినీ మేడం, రమణయాదవ్, గఫూర్, రంగమణి మేడం, దుర్గ, శిల్ప, బడేసాహెబ్, రాము, డి.సురేంద్రనాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలిగా హబీబున్నిషా

**చాగలమర్రి, సెప్టెంబరు 4,ప్రభాతవార్త :**



చాగలమర్రి పట్టణ సమీపంలోఉన్న కస్తూర్బా గురుకులపాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయురాలు హబీబున్నిషా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైంది. ఈ సందర్భంగా డా.సర్వేపల్లెరాధాక్రిష్ణన్ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన హబీబున్నిషాకు అవార్డు ఇవ్వనున్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన ఆమెను పలువురు ఉపాధ్యాయులు, నాయకులు అభినందిచారు.

# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం

**: కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలకు 1,120 కోట్లు విడుదలపై హర్షం.. : మాజీ ఎంపీపీ శశిరేఖ**

**పెద్దకడబూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



గత జగన్ ప్రభుత్వము స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేసిందని నేడు కూటమి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద దాదా 11,20 కోట్లు స్థానిక సంస్థలకు విడుదల చేయడం పట్ల మాజీ ఎంపీపీ టిడిపి మహిళ నేత నరవ శశిరేఖ హర్షం వ్యక్తం చూస్తున్నట్లు గురువారం విలేకరులకు తెలిపారు వైసిపి హయాంలో గ్రామ పంచాయతీలకు నిధులు లేక గ్రామాలు అభివృద్ధి చెందలేదని గత వైసీ ప్రభుత్వం స్థానిక సంస్థలను పట్టించుకోలేదని విమర్శించారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థానిక సంస్థల బలోపేతానికి కృషి చేసేందుకు నిధులు విడుదల చేయడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ తాగునీరు పారిశుద్ధం తదితర వాటికి ఎంతో ఊతమిస్తుంది అన్నారు.

# లా విద్యార్థులు మోడల్ టేస్ట్ కు హాజరు కావాలని పిలుపు

**కర్నూలు, సెప్టెంబర్ 4 ,ప్రభాతవార్త ప్రతినిధి :** భారత న్యాయవాదుల సంఘం (ఐఎఎల్)ఎ ఐ బి ఈ 20వ మోడల్ టెస్టు కర్నూలు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్టు భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .రంగనాథ్ , జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్, జిల్లా కోశాధికారి పి.దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శి షఫీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లా పూర్తి చేసుకుని ప్రాక్టీస్ రావడానికి ఏఐబిఈ పరీక్ష పాస్ అయిన తర్వాత ప్రాక్టీస్ కోసం ఉపయోగకరంగా ఉంటుందన్నారు అలాంటి వారి కోసమే మోడల్ టెస్ట్ పరీక్ష నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆ మోడల్ టెస్టు రాయడం వల్ల పరీక్షకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి లా విద్యార్థి పూర్తిచేసుకుని వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది ప్రతి ఒక్కరూ ఇలాంటి మోడల్ టెస్ట్ పరీక్షకు హాజరై ఈనెల శనివారం 6 తారీఖు ఉదయం 11 నుంచి ఒంటి గంట వరకు విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న ఎంఈఓ

**: ఆంజినేయలును ను సస్పెండ్ చేయాలి : ఐక్య విద్యార్థి సంఘాల జె ఏ సి డిమాండ్..**

**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త :**



ఎమ్మిగనూరు పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలకు ఎటువంటి అనుమతులు లేకున్నా శ్రీరామ, రవీంద్ర విద్యానికేతన్ పాఠశాలలకు అనుమతి ఇచ్చిన ఎం ఈ ఓ ను సస్పెండ్ చేసి అలాగే పాఠశాలను సిజ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్కూల్ ముందరా ధర్నా నిర్వహించారు. విద్యార్థి సంఘం నాయకులు ఉదయ్, శేఖర్, రఘునాథ్, కృష్ణ, కాజా,సురేష్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులు చే బోధించడం, సరైన వసతులు లేకున్నా విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ, అదనంగా బుక్స్, యూనిఫామ్, టై, బెల్ట్ అంటూ ఫీజు లతో కలిపి విద్యార్థుల తల్లిదండ్రులను ముక్కు పిండి వసూలు చేయడం జరుగుతుంది. అదేవిధంగా బస్సులకు, వ్యాన్లకు సరైన ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకొని తరలించడం జరుగుతుంది. అలాగే పాఠశాలలో విద్యార్థు లకు సరిపడా మరుగుదొడ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని తరగతి గదుల్లో ఫ్యాన్లు లేవు. కొన్ని పాఠశాలలో ఫైర్ పర్మిషన్ లోను, గ్రౌండ్ పర్మిషన్ విషయంలోనూ ప్రభుత్వం నుండి ఎలాంటి పర్మిషన్ లేకపోయినా ఎంఈఓ ఆంజనేయులు ప్రైవేట్ పాఠశాలల దగ్గర ముడుపులు తీసుకుని పర్మిషన్లు లేక పోయినా ఉన్నాయాని సృష్టించడం జరిగింది. కాబట్టి పై విద్యాధికారులు ఎమ్మిగనూర్ ప్రైవేటు పాఠశాలకు వత్తాసు పలుకుతున్న మండల విద్యాధికారి ఆంజనేయులు ను సస్పెండ్ చేసి శ్రీరామ, రవీంద్ర విద్యా నికేతన్ పాఠశాలలను సీజ్ చేయాలని వారి డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నేడు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ

**ఆదోనిలీగల్, సెప్టెంబరు4, ప్రభాతవార్త;**



కర్నూలు పట్టణంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు కీ.శే. సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ మాజీ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ ఉంటుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సుదర్శన్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.బి.నాగరాజు తెలిపారు. గురువారం వారు స్థానిక ఏఐవైఎఫ్ కార్యాలయంలో మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఆయన చేసిన పోరాటాలు అద్భుతమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. ప్రతిఒక్కరూ కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఆటో యూనియన్ నాయకులు ఈరన్న, నరసింహులు, విజయ్‌కుమార్, రమేష్, రవికుమార్ పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం

**మహానంది, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః**



దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే లక్ష్మణరావు అన్నారు. మహానంది మండల కేంద్రం ఎం తిమ్మాపురంలో ఆదర్శ పాఠశాలలో గురుపూజోత ్సవం ఘనంగా నిర్వహించారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి దోహద పడాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి మెట్లు అని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులుగా మంచి గుర్తింపు పొందుతారన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువలు కప్పి జ్ఞాపికను అందజేసి సన్మానించారు.

# అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 6 న నిరసనలు

**కర్నూలు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశ ప్రయోజనాలు కాపాడేందుకు సార్వభౌమత్వ పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని, ట్రంప్ విధిస్తున్న సుంకాలను వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని వామపక్ష పార్టీలు రాష్ట్రవ్యాప్త పిలుపునిచ్చాయని వీటిలో ప్రజలు విరివిగా పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.ట్రంప్ సర్కార్ భారత ప్రయోజనాలను సార్వభౌమత్యాన్ని దెబ్బ తీస్తున్నా,కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దేశ ప్రజలను అవమాన పరచడమేనని, వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం సరికాదని వారు పేర్కొన్నారు ట్రంప్ తో సహా అమెరికా పెత్తందారులు, దేశాన్ని అవమాన పరుస్తూ ప్రకటనలు చేస్తున్న మోడీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని విమర్శించారు. అమెరికా వీసాలకు నిబంధనలు కఠిన తరం చేయడం,కాలపరిమి తగ్గించడం,జరిమానాలు విధించడం,వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యను అభ్యసించిన విద్యార్థుల కలలు పేక మేడల కూలిపోతున్నాయని వివరించారు.భారతీయ సరుకులు దిగుమతి పై సుంకాన్ని 50 పెంచుతూ అమెరికా అధ్యక్షులు చేసిన ప్రకటనతో మన దేశ ఉత్పత్తుల పై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు. ఆక్వా, టెక్ స్టైల్,గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయని దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40 ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుంచి ఉన్నాయని తెలిపారు. ఏటా సుమారు 2000 కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి అవుతుందని పేర్కొన్నారు. రొయ్యల ధరలు పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోనే రొయ్యలు,చేపల పరిశ్రమపై ఆధారపడి జీవించే వేలాది మంది కార్మికులు ఉపాధికి ఇబ్బందికరంగా మారిందని వివరించారు. ఇందులో అత్యధికులు మహిళా శ్రామికులు,మన ఎగుమతులపై సుంకాలు పెంచి మరోవైపు అమెరికా నుంచి వ్యవసాయ ఉత్పత్తులను పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు ఆపాలని, అమెరికా షరతులు విధిస్తోందని తెలిపారు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, దేశ సార్వభౌమత్య పరిరక్షణ కోసం అమెరికా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా నిరసనకు పిలుపునిచ్చారు.

# బ్రాహ్మణకొట్కూరుకు అధనంగా విద్యార్థి బస్సు వేయాలి

**నందికొట్కూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**



బ్రాహ్మణకొట్కూరు,10.బొల్లవరం గ్రామాల నుండి ప్రతి రోజు చదువుల నిమిత్తం కర్నూలు నగరానికి విద్యార్థులు అధిక సంఖ్యలో వెళుతారని అయితే ఇక్కడ నందికొట్కూరు, ఆత్మకూరు డిపోల బస్సులు ఆపక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే అదనంగా విద్యార్థి బస్సు నడపాలని ఎన్.ఎస్.యు.ఐ. నియోజకవర్గం అధ్యక్షుడు సాయికుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం స్తానిక డిపో వద్ద ధర్నా చేసి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు బస్సులు ఆపక పోవడం వలన విద్యార్థులు సకాలంలో కళాశాలలకు వెళ్ళలేక పోతున్నారని దీనిపై గతంలో ఆంధోళన చేసి డిపో మేనేజర్, బ్రాహ్మణకొట్కూరు ఎస్సైకు సమస్యను వివరించామని వారు సానుకూలంగా స్పంధించారే గాని సమస్య అలాగే ఉందని కావున సంభంధిత అధికారులు వెంటనే స్పంధించి విద్యార్థులకు అదనంగా విద్యార్థి బస్సును వేయాలని ఆయన కోరారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు షఫీర్, మహబూబ్, రేవంత్, రాకేష్, బాలు, శివ,మున్నా పాల్గొన్నారు.

# పగిడ్యాల మండలంలో ముగ్గురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

**: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనందున ఉపాధ్యాయులు హర్షం**

**పగిడ్యాల, సెప్టంబరు 4, ప్రభాతవార్త :**





నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలో పనిచేస్తున్న ముగ్గురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ గురువారం తెలిపారు. పగిడ్యాల ఎంపి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఇటీవల బేతంచర్ల ఎపిమోడల్ స్కూల్‌కు బదిలీపై వెళ్లిన బోటనీ లెక్చరర్ సి. వెంకటేశ్వర్లు, పగిడ్యాల కస్తుర్బా బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీమతి ఉష, పగిడ్యాల మండల ఎన్.గణపురం ఎంపిపిఎస్ హెచ్ఎంగా పనిచేస్తున్న ఎస్.ముర్తుజావలి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమనీ పలువురు తెలిపారు. సి. వెంకటేశ్వర్లు 2013 నుండి తన వృత్తిలో నిబద్దత, క్రమశిక్షణ రాష్ట్రస్థాయి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల అభివృద్ధికి కృషికి గాను జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం సంతోషం మనీ వ్యక్తం చేశారు. కస్తూర్బా బాలికల విద్యాలయం ప్రిని ్సపాల్ శ్రీమతి ఉష డ్రాపౌటు లేకుండా బాద్యతతో పాటు అంకితభావంతో ఉత్తమ సేవలు అందించి సామాజిక స్ఫృహతో పనిచేసినందున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడంపట్ల కెజిబివి ఉపాధ్యాయులు, విద్యార్థినీలు హర్షం వ్యక్తం చేశారు. గణపురం ఎంపిపిఎస్ హెచ్ఎం ముర్తుజావిలి ఆయన సేవలకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక కావడం పట్ల పగిడ్యాల మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆచార్య.. దేవో భవా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆ కాలంలోనే 'హిందూ తత్వశాస్త్రం' అనే మహా గ్రంథాన్ని రచించారు. 1926లో ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో భారతీయ జీవిత ధృక్పథాన్ని గూర్చి ఉపాన్యాసాలిచ్చారు. అమెరికా సైతం రాధాకృష్ణన్ ఉపాన్యాసాలకు ఆకర్షితమై 'పాశ్చాత్యా తత్వశాస్త్ర సమన్వయ వేత' గా ప్రశంసించింది. 1931లో డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి తర్వాత ఆంధ్ర యూనివర్సీటి వైస్ ఛాన్సులర్‌గా పదవిని అధిష్టించారు. 10 సంవత్సరాల పాటు అటు సంస్థకు ఇటు యూనివర్సీటి గ్రంథాలయానికి కొత్త రూపురేకలు దిద్దారు. ఈ కాలంలోనే చైనా ప్రభుత్వం ఆహ్వానంపై ప్రాచ్యా, దార్శనికి శాస్త్రంపై ఉపాన్యాసం చేశారు. 1946లో అమెరికా ఆహ్వానంపై 14 యూనివర్సీటీలలో ఉపాన్యాసాలిచ్చి మహావక్తగా, 'సర్' గా అభినందనలు అందుకున్నారు. పైగా 1932నుండి 52 మధ్యకాలంలో ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో 'స్పార్లింద్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్టార్న్ రిలిజియన్ అండ్ ఎథిక్స్' పదవిని పొందిన తొలి భారతీయుడిగా నిలిచారు. వీరి రచనలు, బిరుదులు ఓ ఎత్తయితే గాంధీజీ 75వ జయంతోత్సవం సందర్భంగా ప్రచురించిన 'సావనీరు'కు సంపాదికీయం రాయడం, రవీంద్రనాథ్ ఠాకూర్ కవిత్వ తత్వంపై ఓ బృహత్ గ్రంథాన్ని రచించడం సర్వేపల్లిని మనకు మరో కోణంలో చూపిస్తాయి. రోజూకు 12గంటలు పుస్తకపఠనంలో గడుపుతూ, విద్యావేత్తగా, వక్తగా, గ్రంథాలయ సంస్కర్తగా ఉన్నా సమయంలో అప్పటికే 'ప్లేటో' చెప్పిన మాటలు ఆయనను రాజకీయాలవైపు నడిపించాయి. 'తత్వవేత్తలు రాజ్యాధిపతులైనప్పుడే ప్రపంచం బాగుపడుతుంది' అన్న ప్లెటో కల నిజం చేస్తూ రాజనీతిజ్ఞుడుగా, పరిపాలనధక్షుడుగా నిలిచారు. రాజ్యాంగా విదాన పరిషత్తు సభ్యుడిగా మొదలైన రాజకీయ జీవితం రష్యాలో భారత రాయబారి స్థాయి వరకు ఎదిగింది. అప్పటిదాక రాయబారిగా పనిచేసిన విజయలక్ష్మి పండిట్‌కు స్టీల్ మ్యాన్ ఆఫ్ రష్యా 'స్టాలిన్'తో ఓ ఇంటర్వ్యూ సైతం దొరకగా పోగా సర్వేపల్లిని స్టాలిన్ 'క్రెమ్లిన్'కు ఆహ్వానించడంపై సంచాలనాత్మక వార్త అయింది. 10 సంవత్సరాలు ఉప రాష్ట్రపతిగా, 5సంవత్సరాలు భారత రాష్ట్రపతిగా నిలిచి ప్రపంచ దేశాలు పర్యటించారు. రెండవ పర్యాయం(1967)లో దేశాధ్యక్ష పదవి తిరిగి వరించినా వృద్దాప్యం వల్ల స్వచ్ఛందంగా వదులుకున్నారు. (ఈ విషయం నేటి రాజకీయ నాయకులకు తెలియదనుకొందాం)..ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా గౌరవ డాక్టరేట్లు, బిరుదులను, పురస్కారాలను అందుకున్న రాధాకృష్ణన్ 'గురుబ్రహ్మ'గానే చిరస్థాయిగా నిలిచిపోయారు. దానికి కారణం జ్ఞానతృష్ణతో జీవించడం, జ్ఞానాన్ని పంచడం అన్న రెండు అంశాలు ఆయన జీవన వాహికలు కావడమే.. అందుకే 'విద్యా అనేది మనుష్యులందరి మధ్య సమైక్యతకు, పరిపూర్ణతా సిద్ధికి అన్వేషణ' అంటూ నిర్వచించారు. పెద్ద పెద్ద భవనాలు, ఆధునిక పరికరాలు మంచి ఉపాధ్యాయుడికి బదులుగా వచ్చేవి కావని పేర్కొన్నారు. సామర్థం కలవారిని ఉపాధ్యాయ వృత్తివైపు ఆకర్శించేందుకు ప్రయత్నం సర్వత్రా జరిగాలని కోరుకున్నారు. అటువంటి ఉపాధ్యాయుడికి సుఖమయ జీవితం గడుపడానికి కావల్సిన సానుకూల పరిస్థితులను కల్పించాలని ఆశించారు. తాను ఉత్తమ గురువుగా ప్రశంసలందుకోవడమేకాక, ఎందరో ఉత్తమ గురువులు రావాలని, వారికి సర్వత్రా మంచి జీవితం ఉండాలని కోరుకున్న సర్వేపల్లి గురువులకే గురువుగా బాసిల్లడం సహజమే.. ఆ మహన్నీయున్ని జన్మదినం గురుపూజోత్సవంగా జరుపుకోవడం మన అదృష్టం.

వృత్తి పరంగా సవాళ్లకు ఎదురీది, సృజన చూపి, విలక్షణ బోధనతో అంకితమయ్యేవారే అసలు సిస్సలు గురుదేవుళ్లు..వెలుగులు పంచి, విలువలు చాటే ప్రతి గురువు మార ్గదర్శే. పరమ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించేవారు చిత్తశుద్ధితో, అంకిత భావంతో-విద్యార్థుల్ని తీర్చిదిద్ధడమే తమ ఏకైక లక్ష్యంగా భావించాలి. తాము కూడా విలువల్ని పాటిస్తూ విద్యార్థులను సన్మార్గంలో నడిపేందుకు మార్గదర్శకం కావాలి. అప్పుడే సమసమాజ నిర్మాణానికి అవకాశం ఉంటుంది. అలా జరిగినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో అత్యున్నత గౌరవ మర్యాదలు లభిస్తాయి.

# నేడు వెంకటేశ్వరస్వామి కళ్యాణం

**చాగలమర్రి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**

మండలంలోని మూదురాళ్లపల్లె గ్రామంలో ఈనెల 5న వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులతో కళ్యాణం, పల్లకి ఉత్సవం జరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు కమిటీసభ్యులు పేర్కొన్నారు. భక్తులు ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయకమిటీ సభ్యులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యాలు చేయడం తగవు



**తుగ్గలి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డిపై పార్టీల రంగులు మార్చే గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ అసభ్య పద జాలాలతో మాట్లాడటం చాలా దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి కుమారుడు సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు భాస్కర్‌రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, జడ్పీటిసి పులికొండనాయక్, జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు అట్లా గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలో సిపిఎం పార్టీ నాయకుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసిపి నాయకులు పాల్గొని సంఘీ భావం తెలిపారు.వారు మాట్లాడుతు అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూములు పరిశీలించడానికి వెళ్ళిన రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇష్టం వచ్చినట్లు అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం సరైన పద్దతి కాదని, నిత్యం రైతు సమస్యల కోసం పోరాటం చేస్తూ సోలార్ పరిశ్రమ తీసుకున్న భూముల రైతులకు సరైన నష్ట పరిహారం అంధించకుండా అక్కడ రైతులను సోలార్ పరిశ్రమ యాజమాన్యం ఇబ్బంది పెడు తుంటే పరిశీలించడానికి పోయిన ప్రభాకర్‌రెడ్డిని తిట్టడం మంచి పద్దతి కాదని చేతనైతే రైతులు ఇబ్బంది పడకుండా నష్టపరిహారం అంధించా లన్నారు. సిపిఎం నాయకులు అక్కడి భూములు పరిశీలించడం వలన గుమ్మనూరు భాగోతం బయటపడుతుందని భయపడుతున్నాడని, ఏదైన రైతులకు మంచి చేయాలని ఉంటే సోలార్‌కు భూములు తీసుకున్న వారితో మాట్లాడి రైతులకు నష్ట పరిహారం అంధించి అండగా ఉండాలే కానీ అవేమి చెప్పకుండా రైతు సంఘం నాయకుడిపై మాటల దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అసభ్య పదజాలం వాడినందుకు భేషరుతుగా క్షమాపణ చేప్పాలని వారు డిమాండ్ చేశారు. రామచంద్రా రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాంపల్లి కొట్టాల వెంకట్రాముడు, రామకొండ సుధాకర్‌రెడ్డి, టి.ఎం.డి.హుస్సేన్, కోఆప్షన్ మెంబర్ చాంద్ బాష, మారెళ్ళి సుధాకర్‌రెడ్డి, లింగన్న, అంపురం గంగాధర్, గోవిందరాజులు పాల్గొన్నారు.

## రైళ్లకు ఆటంకం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు

**– రైల్వే ఆర్‌పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి.మల్లేశ్వరరావు**



**ఆదోనిలీగల్, సెప్టెంబరు4, ప్రభాతవార్త;** రైళ్లకు ఆటంకం కలిగించినా, రైల్వే ఆస్తులకు నష్టం కలిగించినా రైల్వే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆర్‌పీఎఫ్ ఆదోని రైల్వే పరిధి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) బి.మల్లేశ్వరరావు తెలిపారు. గురువారం ఆదోని రైల్వే పరిధిలో ఉన్న గ్రామాలైన కడితోట, కుప్పగల్, కోసిగి, తోవి, పాండవగల్, గణేకల్, సజ్జలగుడ్డం గ్రామాలకు చెందిన వలస కూలీలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైళ్లపై రాళ్లు విసిరినా, చైన్ లాగి రైళ్లు ఆపినా, రైల్వే ట్రాక్‌పై పశువులను వదిలినా చట్టరీత్యా కేసులు నమోదు చేసి జరిమానాతో పాటు రైల్వే యాక్ట్ ప్రకారం జైలుశిక్ష విధించడం జరుగుతుందన్నారు. రాత్రులు ప్రయాణం చేసే రైల్వే ప్రయాణికులు విలువైన ఆభరణాలు ధరించినట్లయితే జాగ్రత్తగా ఉండాలన్నారు. రైల్వేగేటు వేసినప్పుడు గేటు కింద దూరి పోవడం, వాహనాలను దాటించడం మనిషి ప్రాణాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ ఎన్.రాజేంద్రప్రసాద్, సిబ్బంది సూర్యనారాయణ పాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ.ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**నందికొట్కూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుబ్బారావుపేట శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భాగవతం రఘురామాచార్యులు అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బ్యాంక్ మేనేజర్ కిరణ్‌కుమార్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఎస్.బి.ఐ. వారు అందించే సేవలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి అందిపుచ్చుకొని ఆర్థిక క్రమశిక్షణ పాటించ వలసిందిగా ఆయన పేర్కొన్నారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతు ఎస్‌బిఐ సుబ్బారావుపేట శాఖ వారు ప్రతి ఉద్యోగికి ఆర్థిక అవసరాలను మరియు బ్యాంక్ సేవలను అందించడానికి సిద్దంగా ఉందని ఆయన తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానించి, ప్రతి అధ్యాపకునికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు టీచింగ్ డైరీలను అందజేశారు. అలాగే ప్రభుత్వ ఉన్నత బాలుర హైస్కూల్, జిల్లా పరిషత్ బోలికొన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కారించుకొని బ్యాంక్ వారు టీచింగ్ డైరీలను అందజేశారు. అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం

**– వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి**

**మంత్రాలయం, సెప్టెంబరు4, ప్రభాతవార్త;** ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదని వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాలుగా మేలు చేశామన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు అందించామన్నారు. రాష్ట్రంలో యూరియాను టీడీపీ నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రైతులను కించపరిచేవిధంగా మాట్లాడడం దారుణమన్నారు. మంత్రి వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. రైతుల సమస్యలు తీర్చాలని వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 9న చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి, ప్రహ్లాద ఆచారి, పురుషోత్తంరెడ్డి, లక్ష్మయ్య, మేకల నారాయణ పాల్గొన్నారు.

## సొసైటి సీఈఓగా భాధ్యతలు చేపట్టిన నరసింహుడు

**ఆస్పరి,సెప్టెంబరు 4,ప్రభాతవార్త:**



ఆస్పరి సొసైటి సీఈఓగా బొజ్జి నరసింహుడు గురువారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ భాధ్యతలు నిర్వహిస్తున్న రవికుమార్ పదోన్నతిపై ఎమ్మిగనూరు సొసైటి బ్యాంక్ స్టాఫ్ అసిస్టెంట్గఆ బదిలీపై వెళ్ళారు. ఆయన స్థానంలో క్లర్క్‌గా పని చేస్తున్న నరసింహుడు సీఈఓగా నియమించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సొసైటి బ్యాంక్‌లో ఎలాంటి అవినీతికి తావులేకుండా సొసైటి అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. రైతులకు అందుబాటులో ఉండి సకాలంలో రుణాలు అంధించి ప్రభుత్వం నుండి వచ్చే ఋణాలు రైతులకు ఎప్పటికప్పుడు తెలియపరుస్తామన్నారు. ఋణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సొసైటి అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. భాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యమ్రంలో అకౌంటెంట్ ఉషారాణిచ, క్లర్క్ లక్ష్మినారాయణ, హనుమంత్‌రెడ్డి, అటెండర్లు లక్ష్మన్న, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో ఎఫ్ఆర్ హైస్కూల్ ఫస్ట్ ప్రైజ్

**– క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థిని ఆయేషా**

**దేవనకొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త ;**



ఆంధ్ర ప్రజా ఆత్మగౌరవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థి ఆయేషా ఫస్ట్ ప్రైజ్ సాధించినట్లు ఆత్మగౌరవ వేదిక ప్రెసిడెంట్ భీమారెడ్డి, జనరల్ సెక్రటరీ ఎం.కృష్ణ తెలిపారు. ఈ క్విజ్ పోటీల్లో ఆస్పరి మండలం, దేవనకొండ మండలానికి చెందిన అనేక పాఠశాలల విద్యారు ్థలు పాల్గొన్నారన్నారు. గురువారం నిర్వహించిన ఈ పోటీల సమావేశానికి ఎఫ్ఆర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప అధ్యక్షత వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వెలమకూరు సర్పంచ్ టి.భాస్కర్, ఎఫ్ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ పి.రఘునాథ్, ప్రధానోపాధ్యాయులు ఉచ్చీరప్ప విజేతలైనే విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ద్వితీయ బహుమతి గెలుచుకున్న రెయిన్‌బో స్కూల్ విద్యార్థిని వై.ప్రసన్నకుమారి, మూడో బహుమతి గెలుచుకున్న ఆస్పరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సి.హెచ్.దివ్య, దేవనకొండ కేజీబీవీ విద్యార్థిని జి.కావ్య, నాలుగో బహుమతి కుంకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బి.రజిని, ఐదో బహుమతి పుటకలమర్రి ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఎం.డి.దిల్షాద్ ఆరో బహుమతి గెలుచుకున్నట్లు తెలిపారు. రెయిన్‌బో స్కూల్ ఉపాధ్యాయులు రవికుమార్, కేజీబీవీ ఉపాధ్యాయురాలు డి.మహేశ్వరి, ఆస్పరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నీలోఫర్, సుజాత, బాష, స్రవంతి, శ్రావణి, గోపాల్, రంగస్వామి, ఎస్ఎండి బాషా, షబానా, లక్ష్మి పాల్గొన్నారు.

## నేడు కొలిమిగుండ్ల సొసైటికి ప్రమాణస్వీకారం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల సొసైటికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆశీస్సులతో కొలిమిగుండ్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన చైర్మన్‌గా అంబటి వివేకానందరెడ్డి పదవి ప్రమాణస్వీకారం నేడు శుక్రవారం ఉదయం 10 గంటల కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని రాంకో సిమెంట్ వారు నిర్మించిన ఫంక్షన్‌హాల్‌లో ప్రమాణస్వీకారం చేస్తున్న మండల తెలుగుదేశం ప్రచార కార్యదరి ్శ ఎం శివరామిరెడ్డి తెలిపారు.

## దానాలోకెల్ల అన్నదానము మిన్న

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 4,ప్రభాతవార్త**



సాయి బాబా అనుగ్రహణముతో ప్రతిగురువారము అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి చెప్పారు. ఇటీవల వ్రావణ మాసములో మొదలు పెట్టిన అన్నదానము సాయిబాబా గుడి వద్ద ప్రతి గురువారము కొనసాగిస్తున్నామని చెప్పారు. గురువారము స్వామి హారతి అనంతరము మద్యహ్నాము 12.30నిమిషాలకు అన్నదానము చేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమము దాతల సహకారము యదా విదిగా ప్రతి గురువారము కొనసాగించనున్నట్లు అయన చెప్పారు.

## ఈనెల 6 ఛలో విజయవాడను విజయవంతం చేయండి



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః** విద్యారంగంలో నెలకొన్న సమస ్యలను పరిస్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6 ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆళ్లగడ్డ కార్యదర్శి లతీఫ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్ఎఫ్ఐ తాలూక కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత ్సరం ముగిసినా విద్యార్థుల సమస్యలను, ఇచ్చిన హామిలను గాలికొదిలేశా రన్నారు. యువగళం పాదయాత్రలో నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 77 రద్దు పీజీ ఎక్కడ చదువుకున్నా ఫీజులు చెల్లిస్తామని దీనిని అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో అమలుచేస్తామని చెప్పి ఇపుడు నోరుమెదపడం లేదన్నారు. ఆళ్లగడ్డ తాలూక కేంద్రంలో ఒక్క బీసీ హాస్టల్‌కు సొంత భవనం లేక అద్దెభవనాల్లో సరైన వసతులు లేక విద్యారు ్థలు ఇబ్బందులు పడు తున్నారు. డిమాండ్లు పలుమార్లు ఎమా ్మర్వోల నుండి కలెక్టర్లు అయా శాఖల ఉన్నతాధికారుల వరకు విన్నవిస్తున్నా ఏ సమస్య పరిష్కారం కాలేదని అందుకే ఛలో విజయవాడ చెప్పాట్టామన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష, మధు, రాజు,ప్రసాద్, జనార్ధన్, వరుణ్, వసీం, డేవిడ్, చైతన్యలు పాల్గొన్నారు.

## మిషన్‌శక్తి బేటి బచావో బేటిపడావో కార్యక్రమం

**రుద్రవరం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త**




బాలికల రక్షణ, విద్య, సాధికారత లక్ష్యంగా కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్‌శక్తి బేటి బచావో బేటీ పడావో కార్యక్రమాలపై గురువారం మండలకేంద్రమైన రుద్రవరం లోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అవ గాహన సదస్సు నిర్వహించారు.సిడిపిఓ తేజోశ్వరి మాట్లా డుతూ లింగవివక్షత సమాజానికి హానికరమని, ఆడ మగ తేడా లేకుండ పిల్లలందరికీ సమానంగా చదువు సంరక్షణ అందించాలని పిలుపునిచ్చారు. బాలలకు చిన్నప్పటి నుంచే మంచి నడవడిక, విలువలతో కూడిన విద్యను నేర్పిస్తే వారు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని ఆమె అన్నారు. అంతే కాకుండ బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, దానివల్ల బాలికలు ఎదుర్కొనే సామాజిక సమస్యలను గురించి వివరించారు. బాల్యవివాహాలను నివారించడం ద్వారా బాలికల భవిష్యత్తును మెరుగుపరచవచ్చునని తెలిపారు. ఎంపిడిఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రషీదాబేగం, ఎఎన్ఎం ప్రేమకుమారి, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు, ఇతర మహిళలు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

**– తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్తా**

**గడివేముల, సెప్టెంబరు4, ప్రభాతవార్త;**



మండలంలో స్వామిత్వ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్తా అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో స్వామిత్వ సర్వేపై పీఎస్, వీఆర్వోలు, వీఎస్, ఈఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే పక్కాగా నిర్వహించాలని, తప్పులు లేని రికార్డులు తయారు చేయాలని ఆదేశించారు. సర్వేలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరరెడ్డి, ఆర్ఎసడీటీ కె.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం.. మరొకరికి వెలుగులు

**వెలుగోడు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**



ప్రతి ఒక్కరు నేత్రదానం చేయడంతో మరొకరి జీవితాల్లో వెలుగులు ప్రసాదించవచ్చునని వేల్పనూరు ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యులు జహీర్ వలి అన్నారు. గురువారం కంటి వైద్యులు వేణుగోపాల్ అధ్వర్యంలో 40వ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేత్రదానం చేసి ధన్య జీవులు కావాలని సూచించారు. నే త్రదానం చేయదలిచిన వ్యక్తి ముందుగా కుటుంబ సభ్యులకు తెలియజేయాలన్నారు. నేత్రదానం చేసిన వ్యక్తి మృతి చెందిన తరువాత కుటుంబ సభ్యులు ఐబ్యాంకుకు సమాచారం అందించాలన్నారు. ఐబ్యాంకు సభ్యులు అక్కడికి చేరుకొని మృతిచెందిన వ్యక్తి నుంచి కార్నియాను తీసుకొని ఐ బ్యాంకులో భద్రపరుస్తారన్నారు. కంటి చూపుకోల్పోయిన వ్యక్తి ఐబ్యాంకులో దరఖాస్తు చేసుకుంటే వారు సేకరించిన తరువాత అ వ్యక్తి పరీక్షలు చేసి సరిపోతుందని నిర్ధారణ వస్తే అపరేషన్ చేసి అ వ్యక్తి అమార్చుతారన్నారు. కావున ప్రతి ఒక్కరు ఇలా చేయడం ద్వారా వారు ఈ లోకంలో లేకపోయిన వారు చేసిన దానంతో మరొకరి జీవితాల్లో వెలుగులను , అనందాన్ని నింపినవారు అవుతారన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ శ్రీనివాసులు, పీహెచ్ఎన్ నాగలక్ష్మమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల్లో విజేత తోటపాలెం

**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**



మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో మారెమ్మ తల్లి ఉత్సవాల సందర్బంగా గురువారం రోజు న్యూకేటగిరి విభాగంలో జరిగి న ఎద్దుల పందెం పోటీల్లో గుంటూరు జిల్లా,చెబ్రోలు మండలం, తోటపాలెం గ్రామానికి చె ందిన రామినేని రతయ్య చౌదరి ఎద్దులు 4200 మీటర్లు లాగి మొదటి స్థానంలో నిలిచాయి.రెండవస్థానంలో క్రిష్ణగిరి మండలం, పెద్దొడ్డి గ్రామానికి చెందిన సాంబశివనాయుడు ఎద్దులు నిలిచాయి.మూడవస్థానంలో గోస్పాడు మండలం, సాంబవరం గ్రామానికి చెందిన దూదెకుల హరీశు ఎద్దులు నిలిచాయి. నాలుగవస్థానంలో గుత్తి మండలం, ఊబిచెర్ల గ్రామా నికి చెందిన ఆముదాల రమేశు ఎద్దులు నిలిచాయి.ఐదవస్థానంలో ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు గ్రామానికి చెందిన గోన నరసింహారెడ్డి ఎద్దులు నిలిచాయి. గెలుపొందిన ఎద్దు ల రైతులకు దాతలు,ఉత ్సవ కమీటీ సభ్యులు రూ40వేలు, 30వేలు, 20వేలు, 15వేలు, 10వేల రూపాయలు అందజేశారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమైనది

**– నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దేది గురువులే.. – వీబీఆర్ పాఠశాల కరస్పాండెంట్ సుభాన్ – దేవనకొండలోని వీబీఆర్ పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు – ఉపాధ్యాయులకు కానుకగా వస్త్రాలు అందజేసిన కరస్పాండెంట్**



**దేవనకొండ, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ;** ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమైనదని, నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దేది గురువులేనని వీబీఆర్ పాఠశాల కరస్పాండెంట్ సుభాన్ పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రమైన దేవనకొండలోని వీబీఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ సుభాన్ దంపతుల ఆధ్వర్యంలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వారు నూతన వస్త్రాలను కానుకగా అందించారు. కరస్పాండెంట్ సుభాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అంటే ఎంతో ఇష్టమని, ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం కోసం పలుమార్లు ప్రయత్నించినప్పటికీ జిల్లా టాప్ ర్యాంకులు సాధించినప్పటికీ తనకు ఫలితం దక్కలేదన్నారు. 2016లో వీబీఆర్ స్కూల్‌ను స్థాపించి తాము ఉపాధ్యాయులుగా పనిచేస్తూ సంతృప్తి పొందుతున్నామన్నారు. ప్రస్తుతం 2025 మెగా డీఎస్సీ ఫలితాల్లో తాను, తన భార్య షేక్‌యాస్మిన్ స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉద్యోగాన్ని పొందడం జరిగిందన్నారు. ఈ ఉద్యోగ సాధనలో ఎంతో కష్టపడాల్సి వచ్చిందని వారు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి, విద్యాభివృద్ధికి తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సుభాన్, సతీమణి, యాస్మిన్‌ను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఉపాధ్యాయులు హరీష్, మనోహర్, గోవర్ధన్, ప్రశాంత్, యాస్మిన్, అనసూయ, మౌనిక, అరుణ, శైలజ, ఝాన్సీ, రాధ పాల్గొన్నారు.

## రేషన్ స్టాక్ ఇచ్చారు..ఆర్ఓ ఇవ్వలేదు.. రేషన్ ఎలా పంపిణీ చేయాలి..?

**– స్టాక్ పాయింట్ వద్ద బియ్యంను దింపాలి..**

**కోసిగి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**



రేషన్ కార్డులకు సంబందించి ఇవ్వాల్సిన రేషన్ బియ్యంను అధికారులు స్టాక్‌ను మాత్రమే ఇచ్చారని, దీనికి సంబందించిన ఆర్ఓ(రిలీజ్ ఆర్డర్) ఇవ ్వలేదని, మరి రేషన్ బియ్యను ఎలా పంపిణీ చేయాలో అధికారులే తెలుపాలని దొడ్డి గ్రామ రేషన్ డీలర్ ఈడిగ దోమనాగరాజు అన్నారు.. అయితే నిరుడు రాష్ట్రంలో వచ్చిన రాజకీయ మార్పుతో తనకు డీలర్‌షిప్ ఉండరాదనే నెపంతో కొందరు ఉద్దేశ్య పూర్వకంగా అధికారులతో తనను సస్పెన్షన్ చేయించడం జరిగిందన్నారు.. అయితే వెంటనే తాను తనకు జరిగిన అన్యాయం పైన్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో అన్ని విషయాలను పరిశీలించి న్యాయస్థానం రేషన్ డీలర్ తనకే ఇవ్వాలంటూ ఆర్డర్ ఇవ్వడం జరిగినట్లు చెప్పారు..దీంతో గత ఆగస్టు నెల 25వ తేదిన తనకు తిరిగి రేషన్‌ను వేసుకునేలా అనుమతి వచ్చిందన్నారు..కాగా ఈ నెలకోటా బియ్యను తనకు తెలియకుండా రెవెన్యూ అధికారులు స్టాక్‌ను స్టాక్ పాయింట్ వద్ద దింపకుండా గ్రామంలోని తిరుమలేశ ్వర దేవాలయం పక్కన ఉన్న ఉచ్చాయి ఆలయంలో దించి అక్కడే బియ్యం వేయాలని అధికారులు చెప్పారని నాగరాజు తెలిపారు. అయితే స్టాక్ దింపిన తరువాత తనకు రిలీజ్ ఆర్డర్(ఆర్ఓ) కాపీ ఇవ్వకుండా, సంబందింత మిషన్లు అందించకుండా వెళ్లారన్నారు. ఇక బియ్యంను వేయాలంటే గతంలో మాదిరిగా పాత స్టాక్ పాయింట్ వద్దనే రేషన్ వేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ఒకవేళ అలా కాకపోతే ప్రభుత్వ కార్యాలయాలవద్ద అంటే రైతు భవనంలో వేసేందుకు అనుమతి ఇవ్వాలని గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన పలువురు కోరుతున్నారు. ఈ మేరకుగ్రామ ఎస్సీలైన నాగేష్, రాజేష్, జేమ్స్, భీమయ్య, ఉలిగమ్మలు సబ్ కలెక్ట ర్‌కు వినతి పత్రం అందచేసినట్లు వారు తెలిపారు..ఇక దేవాల యంలో బియ్యం వేస్తే తాము ఎలా తెచ్చుకోవాలని, నిష్టగా ఉండే వారే మాత్రమే దేవాలయం వద్దకు వెళ్లి బియ్యం తెచ్చు కుంటారని తమలాంటి వారు వెళ్లేందుకు జంకాల్సి వస్తుందని తెలిపారు.

## తుగ్గలిలో ఘనంగా ప్రతాపరెడ్డి, ప్రహ్లాదరెడ్డి వర్ధంతి వేడుకలు



**తుగ్గలి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి కుమారులు మాదిరెడ్డి ప్రతాపరెడ్డి, ప్రహాల్లాదరెడ్డి ల వర్ధంతి వేడుకలు వారి స్వగృహాం నందు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి కుమారులు మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి పత్తికొండ కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, పత్తికొండ మమాజీ ఎంపిపి నాగరత్నమ్మ, వైసిపి ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్, జడ్పిటీసి పులికొండనాయక్, రాంపల్లి కొట్టాల వెంకట్రాముడు, శబాష్‌పురం హనుమంతు, రామ్‌కొండ సుధాకర్‌రెడ్డి లతో పాటు ఆయా గ్రామాల వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వారు ప్రజలకు, పార్టీకి చేసిన సేవలను గుర్తుకు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాతన మోహన్‌రెడ్డి, జొన్నగిరి సోమశేఖర్‌రెడ్డి, గుంత రఘు, రాంపురం గంగాధర్, గోవిందరాజులు, ఉప్పర్లపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, కడవకుంట్ల అమర్నాథ్‌రెడ్డి, రాజశేఖర్, రంగనాథ్‌రెడ్డి, నాగిరెడ్డి, రామకొండ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సకాలంలో ఆర్‌టిసి విద్యార్థి ఉచిత బస్సు రానందున విద్యార్థులు రాస్తారోకో

**: లక్ష్మాపురం గ్రామపెద్దలకు ఆర్‌టిసి డిఎం హామీతో విరమించిన రాస్తారోకో**

**పగిడ్యాల, సెప్టంబరు 4, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం విద్యారు ్థల విద్యాభివృద్ధి తోపాటు వారి బంగారు భవిషత్తును తీర్చిదిద్దేందుకు గాను ప్రత్యేకంగా ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సుల ద్వారా అన్నివర్గాల విద్యార్థులను ఉదయం వారి పాఠశాలల వేళలకు తరలించడం అనంతరం సాయంత్రం వారి గమ్యస్థానాలకు చేర్చేందకు ఉచిత బస్సుసౌకర్యం కల్పించడం జరిగింది.అయితే నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎపిఎస్‌ఆర్‌టిసి డిపోకు చెందిన కొన్ని గ్రామాలకు తిప్పే విద్యార్థి బస్సులు సకాలంలో తిప్పడంలేదనీ విమర్శలున్నాయి. సకాలంలో తిరగ నందున కళాశాలలకు పాఠశాలలకు వెళ్లలేక ఇబ్బందులకు గురవుతున్నామనీ ఎపిఎస్‌ఆర్‌టిసి సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదనీ పగిడ్యాల మండలం లక్ష్మాపురంకు చెందిన విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగి బస్సును ఆపి రాస్తారోకో చేసిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు ఉదయం 8గంటలకు రావలసిన బస్సు 10,30గంటలకు రావడంతో నందికొట్కూరు పట్టణంలో డిగ్రీ, ఇంటర్మీడియెట్, ప్రాథమికోన్నత, ప్రాథమిక ప్రభుత్వప్రైవేట్ పాఠశాలలకు సకాలంలో చేరుకోనందున ఆప్‌సెంటు పడటంతోపాటు సిలబస్ అయిపోతున్నందున ఇబ్బందులకు గురికావలసి దుస్థితి నెలకొందనీ, విద్యార్థులు ఆందోళన దిగి రాస్తోరోకో నిర్వహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్‌టిసి సిబ్బంది చేసేదిఏమిలేక చేతులేత్తేసారు లక్ష్మాపురం గ్రామపెద్దలు మద్దిలేటిగౌడు, కుమ్మరి గోవిందు, సిఎం షమీన్, జనసేన నాగేంద్రగౌడు,తదితరులు జోక్యం చేసుకుని నందికొట్కూరు డిపోమేనేజరు ఫోన్ చేసి విద్యార్థుల కోసం తిప్పుతున్న విద్యార్థుల ఉచిత బస్సు సకాలంలో రావడంలేదనీ దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ తెలిపారు. దీంతో స్పందించిన డిపో మేనేజరు రేపటి నుంచి తప్పనిసరిగా విద్యార్థుల ఉచిత బస్సు విద్యార్థినీ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా తిప్పుతిప్పుతామనీ హామీ ఇవ్వడంతో విద్యార్థులు రస్తారోకో విరమించడంతో ప్రయాణికుల తోపాటు ఆర్‌టిసి సిబ్బంది ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

## ఉచిత కుట్టు మిషన్లు తక్షణమే పంపిణి చేయాలి


**నందికొట్కూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :**



బీసీ కార్పోరేషన్ ద్వారా మహిళలకు జీవనోపాది కొరకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణి చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కమీషనర్ ఎస్.బేబికి వినతి పత్రం అందజేశారు. ఐప్వా మహిళా నాయకురాలు బీబీ, లక్ష్మిదేవి మాట్లాడుతు శిక్షణ ఇచ్చారు మిషన్లు మరిచారు అన్న రీతిలో జీవనోపాధి కార్యాలయంలో మహిళలకు 70 రోజులు పాటు శిక్షణ పూర్తి చేసిన వారికి ఆగష్టు 15న మిషన్లు ఇస్తామని అధికారులు ప్రకటించారని అయితే ఇంత వరకు ఆఊసేలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో వ్యయప్రయాసాలకు గురై శిక్షణ పొందారని ఈ విషయంలో నియోజకవర్గం ఎమ్మెల్యే జోక్యం చేసుకొని శిక్షణ పొందిన వారికి వెంటనే మిషన్లు పంపిణి జరిగేలా చూడాలని వారు కోరారు.

## బనకచర్ల రెగ్యులేటర్‌ను పరిశీలించిన కృష్ణారివర్ బోర్డు చైర్మన్ పాండే

**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త ః**



పాములపాడు మండలంలోని బనకచర్ల రెగ్యులేటర్‌ను కృష్ణారివర్ బోర్డు చైర్మన్ పాండే, బోర్డు మెంబర్ జాన్‌గిడ్ గురువారం పరిశీలించారు. పోతిరెడ్డిపాడు నుండి ఎస్ఆర్ఎంసీ సామార్థ్యాన్ని జిఎన్ఎస్ఎస్, ఏస్కేపీ, టీజీపీ కాల్వల సామారా ్థ్యన్ని మ్యాప్‌లో పరిశీలించారు. ప్రసు ్తతం పోతిరెడ్డి పాడు నుండి ఏప కాల్వలకు ఎంత నీటిని విడుదలచేసింది ఎస్ఈ ప్రతాప్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ ప్రతాప్ కృష్ణారివర్ బోర్డు చైర్మన్ పాండేకు వివరిస్తు పోతిరెడ్డిపాడు నుండి 32 వేల క్యూసెక్కులు ఎస్ఆర్ఎంసీకి విడుదలచేసినట్లు తెలిపారు. ఎస్ఆర్ఎంసీ శ్రీశైలం కుడికాల్వలకు 32 వేల క్యూసెక్కులు విడుదల చేసినట్లు తెలిపారు. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుండి తెలుగుగంగ కాల్వకు 12 వేల కూ ్యసెక్కులు, గాలేరినగరి సుజల స్రవంతి కాల్వకు 12 వేల క్యూసెక్కులు, ఏస్కేపీ చానల్ కాల్వకు 8 వేల క్యూసెక్కులు విడుదల చేసినట్లు తెలిపారు. కృష్ణాబోర్డు ఇటీవల బాధ్యతలు చేపట్టాక పాండే పరిశీలన చేసినట్లు తెలుసో ్తంది. ఎస్ఈ ప్రతాప్, ఈఈలే నాగేంద్ర, రఘురామిరెడ్డి, డీఈ నాగేష్, ఏఈలు దేవేంద్ర, తిమ్మారెడ్డిలు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్‌గా ఒడ్డు లక్ష్మీదేవి

**గడివేముల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త ;**

గడివేముల మండలంలోని పెసరవాయి గ్రామానికి చెందిన గ్రామ టీడీపీ నాయకులు కీ.శే.ప్రతాపరెడ్డి సతీమణి ఒడ్డు లక్ష్మిదేవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్‌గా ఎంపికయ్యింది. ఈ సందర్భంగా టీడీపీ అధిష్టానం ఆమెకు ప్రత్యేక సా ్థనం కల్పించింది. ఈ సందర్భంగా ఆమె సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే చరితారెడ్డి, మండల నాయకులకు, గ్రామ ప్రజలకు పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని ఆమె తెలిపారు.

# ఆత్మకూరు పోలీసు సబ్‌డివిజన్‌లో వినాయక నిమర్జనం ప్రశాంతం

: ఆత్మకూరు సబ్ డివిజనల్ అధికారి ఆర్.రామాంజి నాయక్
: వెలుగోడు పట్టణంలో జరిగిన సంఘటనపై సమరస్యంగా పరిష్కారం
: శాంతి భద్రతలను కాపాడే విదంగా వినాయక నిమర్జనంలో పోలీసు సేవలు
: విధి నిర్వహణలో సిబ్బందిని అభినందించిన డిఎస్పీ





**ఆత్మకూరు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు అధికారుల ఆదేశాలతో వినాయక నిమర్జనం వేడుకలో శాంతి భద్రతలను కాపాడుతూ కట్టుదిట్టమైన భారీ పోలీసు బలగాల మద్య నిమర్జన వేడుకలు ప్రశాంతంగా ముగిశాయని ఆత్మకూరు పోలీసు డివిజనల్ అధికారి ఆర్.రామాంజి నాయక్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలో ప్రశాంతంగా వినాయక నిమర్జనం వేడుకలు ముగిశాయని గుర్తు చేశారు. సంప్రదాయ పండుగలను సామాజికవర్గాల ప్రజలు కలిసిమెలసి జరుపుకోవాలని వివరించారు. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకోని ప్రజలు ముందుకు వెళ్లాలని వివరించారు. వినాయక నిమర్జన వేడుకల్లో వెలుగోడు పట్టణంలో జరిగిన సంఘటనను పోలీసు ఉన్నతాధికారులు సమరస్యంగా పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు. ఏవైన పండుగలు వచ్చాయంటే సోదరబావంతో కలిసి మెలసి ఉండి కుటుంబంతో పండుగలు చేసుకోవాలని వివరించారు. ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో మండల కేంద్రాలు, పట్టణ కేంద్రాలలో భారీ పోలీసుల మద్య వినాయక నిమర్జన వేడుకలను కొనసాగించడం జరిగిందని తెలిపారు. శ్రీశైలం, సున్నిపెంట, ఆత్మకూరు, వెలుగోడు, నందికొట్కూరు, పాములపాడు, కొత్తపల్లి, ముచ్చుమర్రి, పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడ్తూరు మండలతో పాటు ఇతర గ్రామీణ ప్రాంతాలలో వినాయక నిమర్జన వేడుకలను అన్ని విదాలుగా విజయవంతంగా కొనసాగించామని గుర్తు చేశారు. కొన్ని గ్రామాలలో ప్రశాంతమైన వాతవరణంలో నిమర్జన వేడుకలను కొనసాగించారు. నిమర్జన వేడుకలకు సహకరించిన కమిటి సభ్యులకు, ప్రజలకు, పోలీసు సిబ్బందికి ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# విజృబిస్తున్న విషజ్వరాలు..!

: చికిత్స పొందుతున్న రోగులు
: కిక్కిరిస్తున్న ప్రవేటు వైద్యశాలు
: దోచుకుంటున్న మెడికల్ షాపులు

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** వర్షాకాలం కావడముతో ఎక్కడ చూసిన విష్ఞజ్వరాలు విజృబిస్తున్నాయి. ఏ అసుపత్రిలో చూసిన జ్వరపీడితులే కనిపిస్తున్నారు. ప్రతి ఒక్కరు జలుబు, దగ్గు,జ్వరమంటు అసుపత్రిలో చేరుతున్నారు. ఇదే అదునుగా బావించి రోగులను వైద్యులు పీడిస్తున్నారు. దగ్గుతూ పోతే సరి వేలకు వేలు మందులు రాస్తున్నారు. దీనికి తోడు అక్కడనే సెలెన్ బాటిల్ పెట్టి వేలు గుంజుతున్నారు. సెలెన్ పెట్టాలంటే కొన్ని అసుపత్రుల్లో ప్రత్యేక డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనికితోడు సెలెన్‌తో పాటు అందులో వివిద రకాల సూది మందులు అంటే దగ్గు, జలుబు, హాయసము, నొప్పుల సూదులంటు మొత్తం రూ 1000నుండి రూ 3000 వసూలు చేస్తున్నారు. ఇక సామాన్యలు కూడా ప్రభుత్వం అసుపత్రి కంటే ప్రవేటు అసుపత్రుల వైపే మొగ్గుతున్నారు. ప్రభుత్వం అసుపత్రిలో ఇచ్చే బిల్లలకు జ్వరాలు తగ్గడము లేదని అ బిల్లల్లో అయితే డోస్ తక్కువగా ఉంటుందని అదే ప్రవేటు అసుపత్రిలో అయితే డోస్ పెంచి సూది మందులు అదికముగా వాడుతున్నారు. అందుకే సామాన్యులు మొదలు పేదలు కూడాలు ప్రవేటు అసుపత్రులను అశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా బావించి వారి రక్తాన్ని పీల్చుతున్నారు. కోవెలకుంట్ల డివిజన్‌లో గ్రామాల్లో కనీసము గుంతల్లో వృదా అయిల్, బ్లీచింగ్ పౌండు కూడా చల్లక పోవడముతో దోమలు విలయతాంవడము చేస్తున్నాయి. దీనితో మలేరియా డెంగూ జ్వరాలతో జనముఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పంచాయి తీలో పారిశుద్య పనులను పట్టించయుకోనే నాదుడే లేడు. పేరుకు మాత్రము స్వచ్ఛ బారత్, స్వచ్ఛ అంద్రా అంటు ప్రకటనలు చేస్తున్నారు. కాని ఏ ఒక్క పంచాయితీలోనైనా పిరికెడు సున్నము కూడా చల్లము లేదని గ్రామాల ప్రజలు అంటున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా దోమలు విజృబిస్తున్నాయి. దానితో ఏ ఇంటిలలో చూసిన విషజ్వరాలు పీడితులే కనిస్తున్నారు. కోవెలకుంట్ల పట్టణంలోని ప్రవేటు వైద్యశాలకు కొలిమిగుండ్ల, అవుకు, సంజాల, దొర్నిపాడు,ఉయ్యాలవాడ మండలాల నుండి జ్వరపీడితులువస్తున్నారు. పట్టణంలోకి ఒక ప్రవేటు అసుపత్రిలో ఉదయం నుండి మద్యహ్నానకే ఏకంగా 200మంది జ్వరపీడితు వస్తున్నారంటే విషజ్వరాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఇట్లే అర్థము అవుతునంది. ఇప్పటికైన వైద్యఅరోగ్యశాఖ, మరియు పంచాయితీ రాజ్ శాఖలు అప్రమత్తమై గ్రామాల్లో పారిశుద్య పనులు చేపట్టి ప్రజలను కాపాగాల్సిన అవసరము ఎంతైన ఉంది.



# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే కోట్ల



**ప్యాపిలి సెప్టెంబర్4ప్రభాతవార్త:** మండలంలోని పెద్దపూజర్ల దగ్గర జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారికి గురువారం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి నివాళులు అర్పించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు పార్టీ అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి 40వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. అదే విధంగా డోన్ హైవే దగ్గర జరిగిన యాక్సిడెంట్లో గాయపడిన చిన్న పూజర్ల విష్ణువర్ధన్ రెడ్డి, పుల్లాసి శ్రీరాములును పరామర్శించి ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రభాకరరెడ్డి, ఖాజాపీరా, మెట్టుపల్లి సుదర్శన్, కొంగనపల్లె మధు తదితరులు పాల్గొన్నారు...

# కేశవ స్కూల్లో గురుపూజోత్సవం

: విద్యార్థులతో బోధన సంతోషాన్ని వ్యక్తం చేసిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు



**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో గొప్పది. చదువుతో పాటు విజ్ఞానాన్ని, బుద్ధిని నేర్పుతూ విద్యార్థుల భవిత కోసం నిరంతరం శ్రమించే గురువులందరికి గురుపుజోత్సవం శుభాకాంక్షలు. ఈ సందర్భంగా బుధవార పేటలోని కేశవ స్కూతలో ఘనంగా గురుపూజోత్సవ కార్యకమాన్ని నిర్వహించాము. విద్యార్థులే గురువులుగా మారి పాఠాలు బోధించడం చూడచక్కగా ఉంది. పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉషారాణి , కరస్పాండెంట్ గురప్ప మరియు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో 12కు చేరిన డెంగీ కేసులు

**వెల్దుర్తి, సెప్టెంబర్4, ప్రభాతవార్త**

వెల్దుర్తి మండలంలో ఒక నెలలోపే డెంగీ కేసుల సంఖ్య 12కు చేరుకుంది. స్థానిక సిహెచ్‌సిలో వెల్దుర్తి పట్టణంలోని 15వ వార్డుకు చెందిన ప్రభాకర్‌కు, చెరుకులపాడు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ డెంగీ జ్వరంతో వైద్యసేవలు పొందుతున్నారు. చెరుకులపాడు గ్రామంలో ఇది వరకే ముగ్గురు చిన్నారులు డెంగీ జ్వరంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది ఉన్నారు. ఇప్పుడు ఆ గ్రామంలో ఇప్పటికి డెంగీ కేసుల సంఖ్య 4కు చేరింది. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడమా, లేక అధికారులు విస్తృతంగా ప్రచారం చేయకపోవడం కారణమా అధికారులకే తెలియాలి

# అభివృద్ధి చేయలేక అసత్య ఆరోపణలా...

– అభివృద్ధిలో బహిరంగ చర్చకు సిద్ధమా

**కొత్తపల్లె, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** గత ఐదు సంవత్సరాలు ఏమి అభివృద్ధి చేయలేక అభివృద్ధి చేస్తున్న మాపై అసత్య అరోపణలు చేయడం సిగ్గుచేటని అభివృద్ధిలో బహిరంగ చర్చకు సద్ధమని టిడిపి నాయకులు జహురుల్లా పైరెడ్డి నాగేశ్వర్‌రెడ్డిలు వైసీపీ ప్రజాప్రతినిధులకు సవాల్ విసిరారు. గురువారం నందికుంట గ్రామంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నందికుంట గ్రామాన్ని గతవైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయలేని ప్రజాప్రతినిధులైన ఎంపీటిసి బాలరాజు, సర్పంచ్ నిత్యలక్ష్మీదేవి అభివృద్ధి చేస్తున్న టిడిపి నాయకులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. గత వైసీపీ పాలనలో గ్రామానికి మీరు ఏమి అభివృద్ధి చేశారో టిడిపి అధికారంలోకి వచ్చిన 14 నెలల సమయంలో మేం ఏమి అభివృద్ధిచేశామన్నది బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గ్రామానికి రూ.40 లక్షల నిధులతో సిసి రహదారులు నిర్మించామని, నూతన పెన్షన్లు మంజూరు చేశామని, రూ.20 లక్షలతో రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. గ్రామాభివృద్ధిని చూసి ఓర్వలేక జనాధారణ కోల్పోతామన్న భయంతో అసత్య అరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎంపిటిసికి గత వైసీపీ ప్రభుత్వంలో ప్రోటోకాల్ తెలియదా అని వైసీపీ ప్రభుత్వంలోనే ఎంపిటిసికి ప్రోటోకాల్ పాటించకుండా అన్ని కార్యక్రమాలు వైసీపీ వారే చేసేవారని గుర్తుచేశారు. టిడిపి ప్రభుత్వంలో ఎంపిటిసి బాలరాజు తండ్రికి పెన్షన్ తెప్పించిన ఘనత టీడీపీదే అన్నారు. గ్రామాభివృద్ధి ఏవరి హాయంలో జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమనా న్నరు. రానున్న రోజుల్లో నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్యల సహాయ సహకారాలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. అసత్య అరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని హెచ్చరించారు.



# రోడ్లపై ఆవులను యాజమానులు తీసుకవెళకపోతే.. గోశాలకు తరలిస్తాం

: ఆత్మకూరు పురపాలక సంఘం కమీషనర్ రమేష్‌బాబు
: పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా చొరవ తీసుకుంటాం
: వర్షాకాలంలో డ్రైనేజి కాల్వలు, ఫాగింగ్, పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి



**ఆత్మకూరు, సెప్టెంబర్04, ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్లపై నిలచిన ఆవులను యాజమానులు త్వరగా తీసుకెళ్లకపోతే త్వరలోనే గోశాలకు తరలించే విదంగా పురపాలక సంఘం అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు గురువారం ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు రోడ్లపై వాహనదారులకు ప్రజలకు ఆవులు, రోడ్లమీద ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్న విషయాని దృష్టిలో ఉంచుకోని ఇది వరకే ఆవుల యాజమానులకు నోటీష్‌లు అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 24వార్డుల పరిధిలో వీది కుక్కలను పట్టుకోని మరో ప్రదేశానికి తరలించే విదంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు ఎలాంటి భయందోళన చెందకుండా ఉండాలని ధైర్యం కల్పించారు. కుక్కల దాడిలో పిల్లలకు, పెద్దలకు ప్రమాదాలు జరుగుతున్న విషయాని దృష్టిలో ఉంచుకోని వీది కుక్కలను తరలించే విదంగా ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసు_న్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య జాగ్రత్తలను కాపాడే విదంగా పారిశుద్య పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. రాత్రి వేళ సమయంలో ఫాగింగ్ చేసి దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పిస్తూ ప్రజల ఆరోగ్య జాగ్రత్తలే లక్ష్యంగా పెట్టుకోని ప్రమాదాలు జరుగుతున్న ప్రధానమైన రెండు అంశాలపై మున్సిపల్ అధికారులు కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. రోడ్లపై ఉన్న ఆవులను, యాజమానులు 10 రోజులో తీసుకెళ్లక పోతే తప్పని సరిగ్గా ఆ ఆవులను గోశాలకు తరలించే విదంగా మున్సిపల్ అధికార యంత్రాంగం చొరవ తీసుకుంటుందని వివరించారు. వీది కుక్కలతో పాటు ప్రజలకు ఇబ్బంది కరంగా ఉన్న ఏ విషయం అయిన వెంటనే పరిష్కార మార్గం చేసే విదంగా మున్సిపల్ అధికార యంత్రాంగం కృషి చేస్తుందని వివరించారు.

# ఘనంగా హనుమంతుగుండం సొసైటి ప్రమాణస్వీకారం



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని హనుమంతుగుండం సొసైటికి గురువారం హనుమంతుగుండం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా మూల శివారెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సొసైటి సభ్యులు వెంకటేశ్వర్‌రావు, నిమ్మకాయల దస్తగిరయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా హనుమంతుగుండం సొసైటికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆశీస్సులతో నియమించడం జరిగిందని నేను ఈసొసైటికి, రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని ఈసందర్భంగా ఆయన రైతునుదే శించి తెలిపారు. అనంతరం సొసైటి అధికారి ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఈ హనుమంతుగుండం సొసైటి జిల్లాలోని ఒక గుర్తింపు పొందిన సొసైటి అని దీనిని గతంలో పాలక సభ్యులు, అధికారులు ఏవరి తప్పిదమో కానీ రైతులకు అన్యాయం జరిగిందని మాదృష్టికి తేవడం జరిగిందని వీటిని త్వరలోనే నూతన కార్యవర్గ సభ్యులను, రైతులను సమావేశపరిచి నష్టపోయిన రైతులకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు న్యాయం జరిగేవిధంగా నూతన పాలకవర్గ సభ్యులు అందరు కలిసి హనుమంతుగుండం సొసైటి మళ్లీ ప్రథమస్థానంలోకి తీసుకువచ్చేవిధంగా కృషిచేస్తామని తెలిపారు. రైతులకు రుణాలు ఇవ్వకుండా వారికి రుణాలు ఇచ్చినట్లు గత అధికారులు రైతులకు అన్యాయం చేసినట్లు రైతులు మాదృష్టికి తెచ్చారని వీటిని పాలకమండలిలో చర్చించి రైతులకు న్యాయం జరిగేవిధంగా కృషిచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు విఆర్ లక్ష్మిరెడ్డి, జయలక్ష్మీరెడ్డి, టిడిపి ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, నంద్యాల రామేశ్వర్‌రెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, తోట శివారెడ్డి, వెంకటమల్లారెడ్డి, సిఈవో సుధాకర్‌రెడ్డి, డిసిసి ప్రతాప్‌రెడ్డి, తదితర గ్రామాల రైతులు, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం

# మత సామరస్యానికి ప్రతీక.. మిలాద్-ఉన్-నబి..!

- శాంతి పథమే ఇస్లాం మార్గం..
- మహమ్మద్ ప్రవక్త వాక్కులు.. జీవన శైలికి హితోక్తులు
- నేడు మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుక




**కోసిగి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** "విశ్వంలోని సకల మానవాళిలో పాతుకుపోయిన మూఢ నమ్మకాలను చీకట్లను తొలగించి వారి జీవితాలను కాంతిమయం చేసిసన్మార్గంలో నడిపించడానికి మహోపకారి మహమ్మద్ ప్రవక్త తన జీవితాన్ని మానవ శాంతికే అంకితం ఇచ్చిన రోజే మిలాద్-ఉన్- నబిగా మహ్మదీయులు జరుపు కుంటారు.. ముఖ్యంగా శాంతి పథమే ఇస్లాం మార్గమని, మానవ జీవితానికి మహమ్మద్ ప్రవక్తప్రవచనాలు మార్గదర్శకాలని ముస్లీంలు విశ్వాసిస్తుంటారు..అంతేకాక ప్రజలను సన్మార్గంలో నడిపించడానికి మహమ్మద్ ప్రవక్తకృషి చేసాడని, ఆయన బోధనలు హదీస్ గ్రంథముగా రూపాంతరం చెందినట్లు ముస్లీం మత పెద్దలు తెలుపుతున్నారు.. మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవం పురస్కరించుకుని ముస్లీంలు నేడు మిలాద్‌నబి పండుగను చేసుకుంటున్నారు"..

"ఇస్లాం చివరి ప్రవక్త మహమ్మద్ జన్మదినం సందర్భంగా నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లీంలందరూ ఈద్-ఎ-మిలాద్ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. దీనిని ఈద్ మిలాద్ ఉన్ నబి అని కూడా పిలుస్తారు.. ఇస్లాం మతానికి చెందిన ఆరాధ్య గురువు అయిన మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ఈ వేడుకలను జరుపుకుంటారు. ఇస్లామిక్ క్యాలెండర్ మూడో నెలలో ఈ పర్వదినాన్ని చేసుకుంటారు.. ఈ రోజు ముస్లీం అనుచరులంతా మసీదులలోకి వెళ్లి అల్లా కృపకు పాత్రులవుతారు.. నిష్టతో ప్రార్థనలు చేస్తారు.. అక్కడే ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు చెప్పుకుంటారు.".

**ఎవరీ మహ్మద్ ప్రవక్త:**

దైవ ప్రవక్త అయిన మహమ్మద్(అబూ అల్ ఖాసిమ్ మహ్మద్) సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో క్రీ.శ 571 సంవత్సరంష లో రబీ-ఉల్- అవ్వాల్ పన్నెడో రోజున ప్రవక్త మక్కాలో జన్మించాడని నమ్ముతారు...ఆయన తండ్రి అబ్దుల్లా, తల్లి బీబీ అమీనా.. మహ్మద్ చిన్న వయస్సులోనే తల్లి పరమపదించారు.. వారిది ఇస్లాంలో ప్రసిద్దమైన ఖురైశ్ వంశం.. చిన్న వయసులోనే తన బాబాయితో కలిసి వ్యాపార పనుల నిమిత్తం సిరియా వెళ్లిన మహమ్మద్ పాతికేళ్ల వయసులోనే తన కన్నా పదిహేనేళ్ల పెద్దదైన హజ్రత్ ఖదీజాను వివాహం చేసుకుని స్త్రీ జనోద్ధరణకు శ్రీకారం చుట్టారు.. కానీ మక్కా నగర ప్రజలు మాత్రం ఆయన సందేశాలను ఉద్యమాలను తీవ్రంగా వ్యతిరేకించారు.. ఆయన అనుయాయులపై దాడులకు సైతం దిగారు. అయినా ప్రవక్త వారిని పల్లెత్తు మాట అనలేదు.. అదే ప్రజలు తీవ్రమైన కరువు కోరల్లో చిక్కుకున్నప్పుడు వారి కోసం ధన, ధాన్య రాశులను పంపించిన గొప్ప కరుణామయుడాయన..మహ్మద ప్రవక్త చాలా నిరాడంబర జీవితం గడిపారు.. అందరితో సమానంగా వ్యవహరించేవారు.. తన పనులను తానే స్వయంగా చేసుకునేవారు.. ముస్లీం మతంలో గొప్ప సంస్కరణలు చేపట్టారు. సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ఆయన చాలా కృషి చేసారు.. పేదవారి పట్ల ఆయ దయానిరతితో ఉండాలని చెప్పేవారు. అవసరార్థుల కోసం సేవచేయడం కంటే మించిన దానం ఏదీ లేదనేవారు.. సత్ ప్రవర్ధనే మానవాళిని ముక్తి మార్గంలో నడిపిస్తుందని బోధించారు. సాటి మానవుల పట్ల ప్రేమగా వ్యవహరించాలని ఆయన ఉపదేశించేవారు..

**సంస్కరణలకు ఆధ్యుడు:**

చిన్నతనం నుంచి మహ్మద్ ప్రవక్తకు దైవ చింతన ఎక్కువ.. రేయింబవళ్లు అల్లాహ్ నామస్మరణలోనే గడిపేవారు.. ఆయన ఇతర మతాలలోని లోపాలను వెతకలేదు.. తాను అనుసరిస్తున్న మతంలో ఏదైన తప్పులు ఉంటే మాత్రం వాటిని సరిదిద్దుకోవాలని, మానవాళి సంక్షేమం కోసం వాటిని సంస్కరించుకోవాలని బోధించేవారు.. మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులుండాలని చెప్పేవారు.. తన కుమార్తె అయిన హజ్రత్ ఫాతిమాకు ఉన్నత విద్య అందించారు.. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమించి.. వారికి మంచి విద్యాబుద్దులు చెప్పించడం, ఆ పిల్లలను మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడం వారి బాధ్యతగా స్వీకరించాలని ప్రవక్త చెప్పేవారు.. పౌర హక్కుల విషయంలో ఏ మతం వారైనా అందరూ సమానమే అని ఖరాఖండిగా చెప్పేవారు.. ఆ మేరకు ఆయన అవిశ్రాంతంగా పోరాడేవారు.. అంతటి మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి గనుకే ఆయన పుట్టిన రోజున ముస్లీం సమాజం వేడుక చేసుకుంటున్నది.. కిరీటం లేని చక్రవర్తిగా ఎదిగిన మహ్మద్ ప్రవక్త మరణించిన రోజు ఆయన ఇంట్లో దీపం వెలిగించడానికి నూనె కూడా లేదు.. కానీ ఆయన బోధనలు, చూపిన బాట మాత్రం నేడు మానవాళిని నడిపిస్తున్నదనడంలో ఏ మాత్రం సందేహం లేదు.. అనంత కరుణామయుడైన అల్లాహ్.. సర్వమానవాళి శ్రేయస్సు , శాంతిని నెలకొల్పడం కోసం దైవం ఆఖరి ప్రవక్తగా మహ్మద్‌ను ఎన్నుకున్నట్లు అంతిమ దైవ గ్రంథం పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో చెప్పబడింది.. విశ్వ ప్రవక్త మహ్మద్ ప్రవచనాలు కేవలం ముస్లీంల కోసం కాదని సర్వకోటి జీవరాశులకు ఈ విశ్వానికి ప్రవక్తగా అల్లాహ్ నియమించారని అందులో తెలిపారు.. విశ్వ ప్రవక్త తాను స్వతహాగా ఏదీ తెలియజేయరు. తాను అల్లాహ్ ద్వారా ఏది వినేవారో అదే తెలిపేవారు.. దీనికి సాక్ష్యంగా అనేక దైవ గ్రంథాల్లో ముందుగానే వివరించారు.. మరో సాక్ష్యం ఏమిటంటే మహ్మద్ ప్రవక్త(ఉమ్మి) అక్షరాస్యత తెలియని వారు.. ఇది అల్లాహ్ తహలా మహిమ పవిత్ర ఖురాన్‌ను దైవవాణి రూపంలో ప్రవక్తను అవతరింపజేసి తన శక్తిని సర్వ మానవాళికి తెలియజేసారు.. అందుకే విశ్వ ప్రవక్త ప్రవచనాలు సర్వమానవాళి జీవన శైలికి హితోపదేశాలు అయ్యాయి..

# ఆర్థిక సాయం. రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ.



**ఆదోని సెప్టెంబర్ 04 ప్రభాతవార్త :** చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకొని ఐదు మంది ఆడపిల్లలతో కష్టాలు పడుతున్న పింజారి షాహిన్ చూసి చలించి పోయిన ఆది కృష్ణమ్మ. ప్రజలు కూడా ముందుకు వచ్చి ఆమెకు సాయం చేయాలన్నారు. ఆదోని పట్టణంలో విజయనగర్ కాలనీలో పింజర మహమ్మద్ అలీ అనే వ్యక్తి 18 రోజుల క్రితం గుండెపోటుతో హఠాత్తుగా మరణించడం జరిగింది.. మహమ్మద్ అలీ కు 5 మంది చిన్న ఆడపిల్లలు ఉండడంవల్ల ఆ పిల్ల యొక్క భవిష్యత్తు చాలా దీన స్థితిలో ఉంది. కుటుంబం సభ్యులు గుడిసే కృష్ణమ్మ అక్కను సంప్రదించడంతో గురువారం ఆ కుటుంబానికి 20,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని వాళ్ళ ఇంటికి వద్దకు వెళ్లేసి ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. అలాగే తమ వంతు భవిష్యత్తులో ఎల్లకాలం మీకు తోడుగా ఉంటానని చెప్పడం జరిగింది. అదేవిధంగా మిగతా వారు కూడా ఆ కుటుంబానికి మీరు తగినంత సహాయం చేయాలని అన్నారు. మీరు ఎవరైతే ఆ కుటుంబానికి సహాయం చేసిన వారు అయితే ఆ కుటుంబం యొక్క అకౌంట్ నెంబరును ఇవ్వడం జరుగుతుంది మరియు గుడిసె కృష్ణమ్మ సైన్యం ద్వారా ఆ కుటుంబానికి బైచిగిరి ఓంకార్, కపటి మహాదేవ్, మాంత్రికి మునిస్వామి, ఆ కుటుంబానికి తగినంతగా ఆర్థిక సహాయం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో శాదిక్ వల్లి, రాజశేఖర్ ,నాగరాజ్, లక్ష్మీనారాయణ, అశోక్ ,శేఖర్, వీరేష్ ,భరత్ ,మహాదేవ్ , ఆనంద్, ఈరన్న , సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు....

# వివాహేతర సంబందంతో.. వదినను హత్యచేసిన మరిది

: పగిడ్యాల మండలంలో మహిళ దారుణ హత్య సంఘటన సంచలనం
: సంఘటనా స్థలం పరిశీలిచిన రూర్ సిఐ సుబ్రమణ్యం



**పగిడ్యాల, సెప్టంబరు 4, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ఎన్.గణపురం గ్రామములో గురువారం వివాహేతర సంబందం కారణంగా వదినను మరిది ఇనుపరాడ్డుతో తల పై బాది హత్యచేసిన సంఘటన పలువురిని కలిచివేసింది. పగిడ్యాల మండలంలో మహిళ దారుణ హత్యసంఘటన సంచలనంగా మారింది. సమాచారం తెలియడంతో నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం గ్రామము చేరుకుని హత్యజరిగిన సంఘటనా స్థలం పరిశీలించారు. సుగాలి నాగమ్మ (60) వివాహేతర సంబందము కారణంగా పలుమార్లు మందలించినా వదినలో ఏలాంటి మార్పురాకపోవడంతో మరిది సుగాలి లోకన్న నాయక్ ఇనుపరాడ్డుతో తలపై బాదడంతో అక్కడి అక్కడే మృతి చెందింది. నాగమ్మకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరి కూతుళ్లకు వివాహం అయింది. ఇద్దరు కుమారులు హైదరాబాద్ లో కూలిపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. సుగాలి నాగమ్మ భర్త శేఖర్ నాయక్ 5సంవత్సరాల క్రితం మృతి చెందడం జరిగింది. సుగాలి లోకన్ననాయక్ బాధతలు భరించలేక అయన భార్య తులశమ్మ ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకుని మృతి చెందింది. ఈయనకు ఇద్దరు కుతూళ్లకు వివాహం చేయడం జరిగింది. అయితే సుగాలి నాగమ్మ వంటిరిగా జీవనం సాగిస్తుంది. సమీపంలో ఉంటున్న లోకన్ననాయక్ కూడాను వంటిరిగా వుంటున్నారు. వదిన సుగాలి నాగమ్మ వివాహేతర సంబంధం మానుకోవాలనీ పలుమారు మందలించినా వినకపోవడంతో మరిది లోకన్ననాయక్ ఆవేశంతో ఇనుపరాడ్డుతో ఒక్కసారిగా తలపై బాధడంతో సూలి నాగమ్మ అక్కడి అక్కడే మృతి చెందింది. మృతి చెందిన వెంటనే లోకన్న నాయక్ అక్కడి నుండి పరారయ్యారు. సమాచారం తెలియడంతో నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం సిబ్బందితో సంఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. హైదరాబాదులో ఉన్న కుమారుడు కూతురు రాగానే సుగాలి నాగమ్మ శవం పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరుకు తరలించారు. చంద్రనాయక్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేప్టినట్లు సిఐ టి. సుబ్రమణ్యం తెలిపారు.

